RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం


రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 156 మంగళవారం 24-6-2025 పేజీలు : 08

విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

## వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!: మంత్రి నారా లోకేశ్



జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసందించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగరాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు.వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రము 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు

## లక్ష టన్నుల బాస్మతి రవాణా బంద్



పశ్చిమాసియా యుద్ధవాతావరణం నేపథ్యంలో బియ్యం ఎగుమతి దేశాలకు ఇబ్బంది ఏర్పడుతోంది. తాజా పరిణామాలతో భారతదేశపు ప్రత్యేక రకం బాస్మతి బియ్యం ఎగముతులు నిలిచిపొయ్యాయి. దాదాపు లక్ష టన్నుల వరకూ బాస్మతి బియ్యం రవాణా నౌకాశ్రయాలలో నిలిచిపోయింది. ఇండియా నుంచి ఇరాన్‌కు వెళ్లాల్సిన బాస్మతి బియ్యాన్ని భారత్‌లోని రేవు పట్టణాలలోనే నిలిపివేశారు. ప్రస్తుత ఘర్షణల దశలో సరుకు రవాణా ప్రమాదకరం అయింది. అందుకే దీనిని ముందుగానే నిలిపివేయాల్సి వచ్చినట్లు ఆలిండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఓ ప్రకటనలోఓ తెలిపింది.


# కాళేశ్వరం పై కమిషన్‌కు నివేదిక



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై పిసి ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్ చర్చించింది. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం కమిషన్ విచారణ విషయంలో తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పిసి ఘోష్ కమిషన్‌కు గత బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రివర్గ మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదికను ఈ నెల 30వ తేదీ లోగా కమిషన్‌కు అందివ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ సుమారుగా 5 గం టల పాటు జరిగింది. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం పై దృష్టి సారిస్తూ పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2

- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు
- ఈనెల 30లోగా పిసి ఘోష్ కమిషన్‌కు అప్పటి మంత్రివర్గం మినిట్స్‌తో రిపోర్టు
- అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి ఆమోదం
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీటర్ల అలైన్‌మెంట్‌కు గ్రీన్‌సిగ్నల్
- సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఇంద్రేశం,
- జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు
- తెలంగాణ రైజింగ్ విజన్‌పాలసీకి డాక్యుమెంట్ రూపకల్పన
- బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు చర్యలు
- ప్రతి మూడు నెలలకు ఒకసారి కేబినెట్ నిర్ణయాల అమలుపై స్టేటస్ రిపోర్టు



## ఇద్దరు కంటే తక్కువ పిల్లలుంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు

- ఏరో స్పేస్, డిఫెన్స్ రంగంలో రూ 22 వేల కోట్ల పెట్టుబడి %-% చంద్రబాబు
- ఇప్పటికే 22 సంస్థల కార్యకలాపాలు ప్రారంభం
- మరిన్ని కంపెనీలు రావాలన్న చంద్రబాబు

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోన్న వారికి షాకింగ్ లాంటి న్యూస్ చెప్పారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ంద్రబాబు (%ూా జవీ జష్ట్ర్ఘుఅనతీఘ దీఘఎబ )ా% ఇద్దరు కంటే తక్కువ పిల్లలుంటే ( %ఎవశ్రీశీష్ షశీ ఎష్ట్రఱశ్రీనతీవఅ%) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అంటూ ప్రకటించారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ఏడాది పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్‌వోడీలు, జిల్లాల

మిగతా 2లో



## ఇరాన్ విలవిల


- అత్యంత కీలక ఐఆర్‌జి ప్రధాన కార్యాలయం, ఎవిన్‌జైలుపై ఇజ్రాయెల్ దాడులు ఫోర్డో అణుస్థావరంపై మరోసారి ప్రతాపం

2లో

## మేడిగడ్డకో నీతి.. సుంకిశాలకు మరో నీతా?



హైదరాబాద్ : మేడిగడ్డకు చిన్న మరమ్మత్తులు చేసి గోదావరి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశమున్నా బీఆర్ఎస్‌ను బద్నామ్ చేయాలనే సింగిల్ పాయింట్ ఎజెండాతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. సుంకిశాల విషయంలో మాత్రం తమ లోపాలు ఎక్కడ బయట పడతాయోనని గుట్టు చప్పుడు కాకుండా రిపేర్లు మొద లు పెట్టిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఆరోపించారు. మేడిగడ్డకు ఒక నీతి, సుంకిశాలకు ఇంకో నీతా..? అంటూ ఎక్స్ వేదిక గా ప్రశ్నించారు.సుంకిశాల మీద ఎక్స్‌పర్ట్ కమి టీ ఎంక్వయిరీ ఉండదు, విజిలెన్స్ క మిషన్ విచారణ ఉండదు, జ్యుడీషియల్ కమిషన్ ఉం డదు, ఎన్‌డిఎస్ఎ రిపోర్ట్ ఉండదు%ొ% ఇవేమీ లేకుండానే సైలెంట్‌గా రిపేర్ చేయిస్తారని, కానీ అదే మేడిగడ్డలో రెండు పియర్స్ కుంగితే, అన్నీ ఉంటాయని విమర్శించారు. ఎన్‌డిఎస్ఎ, ఎక్స్‌పర్ట్ కమిటీ, రి టైర్డ్ ఇంజనీర్స్, ఇంకా వివిధ సం స్థలు ఆ పి యర్స్ రిపేర్ చేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థించి నా, కన్‌స్ట్రక్షన్ కంపెనీ రిపేర్ చేయడానికి సిద్ధం అని చెప్పినా కూడా కేవలం రాజకీయ స్వార్థంతో రాష్ట్ర ప్రయోజనాలు కూడా పక్కకు పెట్ట డం, కాంగ్రెస్ మార్కు ప్రజా వ్యతిరేక- ప్రతిపక్ష వేధిం పు పాలనకు నిదర్శనమ హరీష్ పేర్కొన్నారు.



## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

- ఖతార్, కువైట్,ఇరాక్, బహ్రెయిన్‌లో స్థావరాలపై క్షిపణి దాడులు
- దోహా ఎయిర్‌బేస్‌పై ఆరు మిస్సైళ్లతో విరుచుకుపడ్డ టెహ్రాన్, పలు చోట్ల పేలుళ్ల శబ్దాలు అడ్డుకునేందుకు సర్వశక్తులు ఒడ్డిన ఖతార్ సిచ్యుయేషన్ రూమ్‌కు అమెరికా

2లో

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు - హెూం మంత్రి అనిత

- కారు కింద పడిన వ్యక్తిని లాగి పక్కన పడేశారు: జగన్ ట్వీట్ కు హెూంమంత్రి అనిత కౌంటర్
- పల్నాడు ఘటనపై జగన్ ట్వీట్‌ను ఖండించిన హెూంమంత్రి అనిత
- జగన్ వ్యాఖ్యలు హింసను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆరోపణ



2లో

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

# కాళేశ్వరం పై కమిషన్ కు నివేదిక

మంత్రివర్గ భేటీలో భాగంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేయాలని, అలాగే నేడు రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవాలు జరపాలని నిర్ణయించింది. నేడు సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వంచాలని మంత్రివర్గం తీర్మానిం చింది.

ఈ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని నిర్ణయం తీసుకుంది. క్రీడా లోకం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న నూతన స్పోర్ట్ పాలసీకి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మంత్రివర్గ విస్తరణ తర్వాత జరుగుతున్న తొలి కేబినెట్ సమావేశం ఇదే కాగా, ముగ్గురు కొత్త మంత్రులు వివేక్, శ్రీహరి, లక్ష్మణ్‌లు తొలిసారిగా ఈ సమావేశానికి హాజరయ్యారు. కీలక అంశాలపై కేబినెట్ భేటీ 5 గంటల పాటు సుదీర్ఘంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుతోపాటు పలు అంశాలపై మంత్రి మండలి సుదీర్ఘంగా చర్చించింది. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎపి తలపెట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. చట్టపరంగా, న్యాయపరంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని కేబినెట్ తీర్మానించింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల హై లెవల్ కమిటీ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులతో పాటు రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించి చౌటుప్పల్ టు సంగారెడ్డి వరకు దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.ర్ అండ్ బి విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను ఈ సందర్భంగా కేబినేట్ పరిశీలించి చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలో మీటర్ల పొడవు ఉండే అలైన్‌మెంట్ కు కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. దీంతోపాటు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెం ట్ రూపొందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాలిటీలతో పాటు పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతి మూడు నెలలకోసారి కేబినెట్ మీటింగ్‌ను స్టేటస్ రిపోర్ట్ మీటింగ్ గా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మూడు నెలల ప్రత్యేక భేటీకి మంత్రివర్గం తో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొనాలని మంత్రివర్గం నిర్ణయించింది.

రాష్ట్రంలో కీలక పరిణామాలు జరుగుతున్న వేళ సమావేశమైన రేవంత్ మంత్రివర్గం కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. నాలుగు గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ కు క్యాబినెట్ మినిట్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ వారంలో కమిషన్ కు సమాచారం ఇవ్వనుంది ప్రభుత్వం .

మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ నెల 16 న సీఎం రేవంత్ చెప్పిన మాట ప్రకారం రైతు భరోసా అమలు చేశామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రుణమాఫీ రేపటితో అమలు చేస్తున్నట్లు వెల్లడిచారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. రేపు రైతు భరోసా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. రైతులతో విజయోత్సవ సభ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో పండుగలా నిర్వహిస్తామన్నారు.

అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. నవంబర్ 9 వరకు ఏర్పాటు చేయాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.

సంగారెడ్డి-చౌటుప్పల్ వరకు == కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. గోబెల్స్ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. బనకచర్లపై తెలంగాణ వాటాలో ఉన్న ఒక్క చుక్కను కూడా వదులుకోమని, ఎంతవరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బనకచర్లకు గత ప్రభుత్వంలో పునాది వేశారని, వారి తప్పును కప్పి పుచ్చుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు.

జూలై మొదటి వారంలో బనకచర్లపై ప్రజాప్రతినిధులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ ను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తామన్నారు. బనకచర్లపై హైలెవల్ అధికారుల కమిటీ చర్చ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమాచారాన్ని కమిషన్ కు అందిస్తామన్నారు. నాటి కేబినెట్ తో పాటు, సబ్ కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ కు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నెల 30వ తేదీ వరకు కమిషన్ కు వివరాలు అందిస్తామన్నారు. స్పోర్ట్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 2047 రైజింగ్ తెలంగాణ విజన్ కు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసిందన్నారు. ప్రతి నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాలు (కొత్త నమూనా) పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా.. లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కు అందివ్వాలని నిర్ణయం. అన్ని శాఖల పెండింగ్ బిల్లులపై హాట్‌హాట్‌గా చర్చ కొనసాగింది. కొత్త క్రీడా విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇప్పటికే స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం తీసుకువస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఈ మేరకు కొత్త క్రీడా విధానం తీసుకువచ్చింది. రీజనల్ రింగ్ రోడ్డు సదరన్ పార్ట్ అలైన్‌మెంట్‌కు ప్రభుత్వం ఆమోదం హుజురాబాద్‌లోని న్యాయ కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించాలని నిర్ణయం. రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ప్రతి మండల కేంద్రంలో సంబరాలు చేయాలని మంత్రివర్గం ఆమోదం. హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా రైతునేస్తం సభ చేపట్టాలని నిర్ణయంపీసీ ఘోస్ కమిషన్ రాసిన లేఖకు ఈనెల 30వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం.

# ఇద్దరు కంటే తక్కువ పిల్లలుంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు

ఈ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏడాది కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.. మరోవైపు, జనాభా పెరగాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ప్రస్తావించారు.. యూపీ, బీహార్‌లో జనాభా బాగా పెరుగుతోంది.. యూపీ, బీహార్ మినహా మిగతా రాష్ట్రాల్లో జనాభా పెరగడం లేదన్నారు.. పిల్లలు భారం కాకూడదు.. వారిని ఆస్తిగా పరిగణించాలని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.. ఇదే సమయంలో ఇద్దరు కంటే తక్కువ పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అంటూ ప్రకటన చేశారు..సుపరిపాలన లో తొలి అడుగు సమావేశం లో ఏడాది పాలన పై చర్చించు కుంటున్నాం.. సూపర్ సిక్స్ లో ఎన్నికల హామీలు ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. ప్రజలకు అనేక రకాల కోరికలు ఉంటాయి. ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్లాలన్నారు.. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్క బెట్టే ప్రయత్నం చేస్తున్నాం.. అన్ని చేశామని చెప్పడం లేదు%% కానీ, ఊహించిన దాని కన్నా ఎక్కువ చేసాం. ఇంకా క్లిష్టమైన సమయంలో కూడా నేను సీఎం అయ్యాను.. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు బస్సులో కూర్చుని పరిపాలన చేసాను. ఎక్కడ మన ప్రయాణం ప్రారంభం అయింది.. అనేది ఇవాళ వివరించు కోవాలి..ఓటు విభజన జరగడానికి వీల్లేదని టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేసాయి. మూడు పార్టీలు ఉన్నా ఎలాంటి సమస్యలు లేకుండా ముందుకు వెళ్లుతున్నాం అని వెల్లడించారు.. సుపరిపాలన పై అధికార యంత్రాగం దృష్టి పెట్టాలి.. గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తల్లో నమ్మకం లేకుండా చేసింది. లా అండ్ ఆర్డర్ భ్రష్టు పట్టించిందని ఫైర్ అయ్యారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రకటనతో ఏపీ అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు అన్నారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామని చెప్పారు. అన్నీ చేసేశామని చెప్పట్లేదని.. ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో అమలు చేశామని అన్నారు.సీఎం పదవి తనకు కొత్తకాదని నాలుగు సార్లు సీఎం అయ్యానని గుర్తుచేశారు. మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం ఎంతో కీలకమని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణతో, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా నూతన పాలసీ ఉండాలని ఆయన సూచించారు.ఏరోస్పేస్, డిఫెన్స్ రంగానికి సంబంధించిన విధానంపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఐదేళ్లలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఒక సమగ్రమైన నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగంలో 23 సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, వీటి ద్వారా ఇప్పటికే సుమారు 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్‌లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతన పాలసీ ముసాయిదాను త్వరితగతిన పూర్తిచేసి, ఆమోదం కోసం కేబినెట్ ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో, ప్రతిసారీ సమర్థవంతమైన, సుపరిపాలన అందించానని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు.అధికారంలోకి రాగానే కీలక నిర్ణయాలు, సంక్షేమానికి పెద్దపీట

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కీలక దస్త్రాలపై సంతకాలు చేశామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 213 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకం హామీని నిలబెట్టుకున్నామని, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు.

రాయలసీమలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని, గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామని, మూడేళ్లలో పూర్తి చేసి ప్రధాని మోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారని, విశాఖ రైల్వే జోన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనే ధ్యేయంగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.6 లక్షలుగా ఉందని, 2047 నాటికి దీనిని రూ.55 లక్షలకు పెంచడమే లక్ష్యమని నిర్దేశించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరాయంగా రెవెన్యూ వృద్ధి చెందుతుందని, 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీ-4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలివితేటలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు.

# ఇరాన్ విలవిల

దుబాయ్/టెహ్రాన్/టెల్అవీవ్:పశ్చిమాసియాలో పోరు మ రింత భీకర రూపం దాల్చింది.అమెరికా నుంచి తీవ్రస్థా యి దాడులు చవిచూసిన ఇరాన్‌పై మరుసటి రోజు ఇజ్రాయెల్ ముప్పేట దాడులతో మరింత చితికిపోయింది. అ యితే ఎదురుదాడులతో ఇజ్రాయెల్‌ను ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇ రానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబులతో విరుచుకుపడింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను ధ్వంసం చేసింది. పూర్తి సమన్వయంతో ఇరాన్‌లో కనీసం ఆరువరకూ విమానాశ్రయాలపై వైమానిక దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ సైన్యం అధికారికంగా ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన ప్ర ధాన వైమానిక స్థావరాలను, సైనిక వ్యవస్థలను కూడా ఈ వైమానిక దాడుల దశలో ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ డి ఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) ప్రకటించింది. ఇరాన్‌ను ఏ విధంగా కూడా తేరుకోకుండా చేస్తూ తమకు అందే విశ్వసనీయ గూఢాచార సమాచారం ప్రాతిపదికన నిర్ణీత సైనిక స్థావరాలను లక్షంగా చేసుకునే దాడులకు పాల్పడుతోంది.సాధ్యమైనంత వరకూ పౌర సముదాయాలను దెబ్బతీయకుండా దాడులు సాగించాలనే ఆదేశాలను ఐడిఎఫ్ జాగ్రత్తగా అమ లు చేస్తోంది. తమ దేశ అంతిమ లక్షం కేవలం ఇరాన్ అ ణు పాటవ విధ్వంసం, సైనిక శక్తిని ధ్వంసం చేయడం అని చాటుకునేలా ఇజ్రాయెల్ వ్యవహరిస్తోంది. రన్‌వేలు, భూగ ర్భ బంకర్లను దెబ్బతీస్తూ, ఓ ఇంధన భర్తీ విమానంపై దాడు లు సాగించి ఇజ్రాయెల్ తన పోరు ఉధృతం చేసింది. ఇరాన్ సైన్యానికి చెందిన పలు ఎఫ్ 14 ఎస్, ఎఫ్ 5 ఎస్, ఎహెచ్ 1 ఫైటర్లు, హెలికాప్టర్లను లక్షంగా చేసుకుని దాడులకు ది గింది. సోమవారం టెహ్రాన్‌లోని పలు నిర్ణీత కేంద్రాలపై ఇ జ్రాయెల్ డ్రోన్లు, క్షిపణులు భారీ స్థాయిలో విధ్వంసం కల్గించాయి. అమెరికా ఆపరేషన్‌లో దెబ్బతిన్న ఇరాన్ ప్రధాన అ ణు స్థావరం ఫోర్డో పునరుద్ధరణకు ఇరాన్ అధికార యం త్రాంగం చేస్తున్న ప్రయత్నాలను ఇజ్రాయెల్ నిరోధించింది. ఈ స్థావరానికి వెళ్లే రాదారులను పనికిరాకుండా చేసింది. ఇరాన్ తన రాజకీయ ప్రత్యర్థులను ఉంచి చిత్రహింసలకు గురి చేసే ఎవిన్ జైలుపై కూడా దాడికి దిగామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ జైలు దుష్టచర్యల చిత్రహింసల వేదిక అని మండిపడింది. ఈ జైలు ఏ స్థాయిలో దెబ్బతిన్నదనేది వెల్లడికాలేదు. ఇజ్రాయెల్‌లో దాడులకు ప్రతిఫలంగా ఇక ఇరాన్ నియంతను శిక్షించే ఘట్టం ఆసన్నమైందని హెచ్చరించారు.పర్వతాల కింద ఉన్న ఈ స్థావరం తిరిగి యధావిధిగా పనిచేసేందుకు అన్ని ప్రయత్నాలు సాగించామని ఇరాన్ ప్రకటించింది. తమ దేశం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న విధంగా యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని సజావుగా సాగిస్తుందని , దెబ్బతిన్న అణు కేంద్రాలను తిరిగి పనిచేయిస్తామని ఇరాన్ ప్రకటించింది. మరో వైపు ఇజ్రాయెల్‌లోని కొన్ని ప్రాంతాలను ఎంచుకుని ఇరాన్ సేనలు దాడులకు దిగాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు సాగించినా తమ అణు కార్యక్రమం ఆగబోదని ఇరాన్ విదేశాంగ మంత్రి మజిద్ తక్త్ రవాంచీ సోమవారం ప్రకటించారు. విదేశీ శక్తులు ఇరాన్ అది చేయాలి , ఇది చేయాలని ఆదేశిస్తే భయపడేది లేదని, తాము ఎంచుకున్న విధానాలలోనే సాగుతామని ఆయన తెలిపారు. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూ ప్రామిస్ 3 పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు హాఫియా, టెల్ అవీవ్‌పై దాడులు జరిగాయి. జెరూసలెం వద్ద కూడా పేల్లుళ్లు జరిగాయి. అయితే ఆయా ప్రాంతాలలో ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది వెల్లడికాలేదు. ఇరాన్‌పై దాడితో అమెరికా తనకు తాను ఇరకాటంలోకి నెట్టుకుందని ఇరాన్ సైనిక దళాల జనరల్ అబ్దోలరహీమ్ మౌసవి తెలిపారు. ఇప్పుడు తాము అమెరికా సైనిక ప్రయోజనాలు, ఆ దేశ సైన్యాన్ని దెబ్బతీసేందుకు చర్యలకు దిగేందుకు వీలేర్పడిందని వ్యాఖ్యానించారు. ఇరాన్ క్షిపణుల దాడి పరిధిలోనే ఇప్పుడు లక్షలాది అమెరికా సేనలు పశ్చిమాసియాలోని పలు స్థావరాలలో ఉన్నారని ఆర్మీ జనరల్ చెప్పారు. కాగా ఇజ్రాయెల్‌లోని దక్షిణ ప్రాంతంలోని పలు విద్యుత్ కేంద్రాలపై ఇరాన్ క్షిపణుల దాడులతో అంధకారం అలుముకుందని వెల్లడైంది.ఇరాన్ సైన్యం రెవెల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై దాడిని ఇజ్రాయెల్ అత్యంత కీలక విజయంగా పేర్కొంది. ఇరాన్ సైన్యానికి ఇది ప్రధాన సంచాలక భవనం . ఇది బాగా దెబ్బతిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. అమెరికా దాడులలో దెబ్బతిన్న ఫోర్డో అణు కేంద్రంపై కూడా ఇజ్రాయెల్ దాడులకు దిగింది. అక్కడ అణు కార్యక్రమాల పునరుద్ధరణ జరుగకుండా విధ్వంసానికి పాల్పడింది.

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు

### హెూం మంత్రి అనిత

సింగయ్య అనే వ్యక్తి మృతి వ్యవహారంలో వైసీపీ అధినేత జగన్ చేసిన ట్వీట్ పై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు దారుణంగా దిగజారారని మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో నేడు ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాజకీయ నాయకుల వ్యాఖ్యలను ప్రజలు నిశితంగా గమనిస్తారని, జగన్ వ్యాఖ్యలు హింసను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆరోపించారు."పది అడుగుల రోడ్డులో (10 ఎలా వెళ్లాలో కూడా వైసీపీ నేతలకు తెలియదా? పరామర్శ పేరుతో జగన్ రోడ్‌షో నిర్వహించారు. సొంత పార్టీ కార్యకర్త కారు కింద పడినా పట్టించుకోకపోవడం అత్యంత దారుణం. గాయపడిన వ్యక్తిని దయ లేకుండా (%అశీ ఎవతీఎఎ% ) పక్కకు లాగి ముళ్లపొదల్లో పడేశారు. సకాలంలో ఆసుపత్రికి తరలించి ఉంటే బహుశా ఆ వ్యక్తి ప్రాణాలు దక్కేవేమో. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్ప మనుషుల ప్రాణాలంటే లెక్కలేదా? ఇద్దరు వ్యక్తులు చనిపోయినా జగన్ తన పర్యటనను యథావిధిగా కొనసాగించారు" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు."చేసిన తప్పును సమర్థించుకోవడం ఇంకా దారుణం. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు. సత్యసాయి జిల్లాకు వెళ్లినప్పుడు కూడా రచ్చరచ్చ చేశారు. పొదిలి వెళ్లినప్పుడు మహిళలు, పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. రెంటపాళ్లకు వెళ్లినప్పుడు కూడా పోలీసులు ఎంత చెప్పినా వినలేదు. పరామర్శకు ఎలా వెళ్లాలో 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న వ్యక్తికి తెలియదా? కేవలం బలప్రదర్శన చేయడానికే జగన్ బయటకు వస్తున్నట్లుంది. రప్పా రప్పా అంటే తప్పేంటని అడగడం ఆయన మానసిక స్థితిని తెలియజేస్తోంది" అని అనిత విమర్శించారు.జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో స్థానం లేదని, హింసను ప్రేరేపించేలా మాట్లాడటం ఆయనకు తగదని హెూంమంత్రి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు సహాయం చేస్తారని, గాయపడిన వారిని దగ్గరుండి ఆసుపత్రికి తరలిస్తారని గుర్తుచేశారు. "ఏదో వాహనం ఢీకొందన్న సమాచారం మేరకే ఎస్పీ తొలుత అలా మాట్లాడారు. కానీ, వీడియోలు చూసిన తర్వాత కేసును మార్చామని అదే ఎస్పీ స్పష్టం చేశారు కదా" అని అనిత వివరించారు.కార్యకర్తలను రెచ్చగొట్టే ధోరణిని జగన్ అవలంబిస్తున్నారని మంత్రి అనిత ఆరోపించారు. "గతంలో మేం ఆంక్షలు విధించామా?' అని ఎదురు ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. మీరు చేసినవన్నీ మర్చిపోయి ఇప్పుడు మాట్లాడటం దారుణం. ఐదేళ్లపాటు ప్రతిపక్ష నాయకులను రోడ్డు మీదకు రానిచ్చారా? ట్వీట్లు, మీడియా సమావేశాల్లో జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే" అని మంత్రి అనిత తీవ్రంగా విమర్శించారు.

## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం



టెహ్రాన్ : గల్ఫ్ దేశం దోహాలోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ భీకర దాడికి దిగింది. ఆ రు క్షిపణులతో ఖతార్‌లోని పలు అమెరికా స్థావరాలను ఎంచుకుని దాడి జరిపింది. ఖతార్ రా జధాని అయిన దోహా బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా 24 గంటల్లో పలు ప్రాంతాల్లోని అమెరికా సైనిక స్థావరాలు ఇతర కేంద్రాలపై దాడులకు దిగుతామని ఇరాన్ సోమవారం హెచ్చరించింది. వెనువెంటనే ఖతార్‌పైకి దాడులకు పాల్పడింది. ఆపరేషన్‌బేషరతు ఫతా పేరిట ఈ దాడి నిర్వహించింది. వరుసగా సాగిన ఆరుక్షిపణి దాడులతో ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ముప్పు ఏర్పడింది.ఇరాన్ బెదిరింపుల నేపథ్యంలో ముందుగానే దోహా తమ గగనతలం నుంచి విమానాల రాకపోకలను నిలిపివేసింది. దీనితో పలు అంతర్జాతీయ విమానాలకు బ్రేక్‌లు పడ్డాయి. దోహా శివార్లలోని అల్ ఉడెడ్ వైమానిక స్థావరం వద్ద 10000 మంది అమెరికా సైనికులు ఉంటారు. దీనిని యుఎస్ సెంట్‌కామ్ స్థావరంగా వ్యవహరిస్తారు. ఇక్కడ బ్రిటిష్ సైన్యం కూడా విధుల్లో ఉంటుంది. ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడిపై వెంటనే ప్రెసిడెంట్ ట్రంప్ స్పందించారు. వైట్‌హౌస్‌లోని ప్రత్యేక సిట్యుయేషన్ రూంలో రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, సైనికాధికారులు, ఉన్నత స్థాయి సలహాదార్లతో భేటీ అయ్యారు. అమెరికా తీవ్రస్థాయి అతిక్రమణలకు పాల్పడినందున తాము సాగించే ప్రతీకార దాడులు ఆరంభమయ్యాయనిఇరాన్ అధికారిక టీవీ ప్రకటించింది.దోహాపై దాడుల గురించి ఇరాన్ జాతీయ భద్రతా మండలి ప్రకటన వెలువరించింది. తమ దేశంపై అమెరికా ఆరు క్షిపణులను ప్రయోగించినందున తాము కూడా ఇదే సంఖ్యలో మిస్సైల్స్ వాడినట్లు తెలిపారు. ఖతార్ రాజధాని దోహా మీదుగానే అమెరికా ఇతర దేశాలకు పలు విమానాలు వెళ్లుతాయి. గల్ఫ్ ప్రాంతంలోని విమానాల ప్రయాణ కూడలి కేంద్రంగా దోహాకు పేరుంది. ఇరాన్ ప్రతీకార దాడుల తరువాత దోహాలో హై అలర్ట్ ప్రకటించారు. స్కూళ్లు, కార్యాలయాలు మూసివేశారు. ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రజలు తదుపరి సమాచారం వరకూ ఇండ్లలోనే ఉండాలని మైకెలలో సందేశాలు వెలువరించారు. ఖతార్‌తో పాటు ఇరాక్, ఉక్రెయిన్ ఇతర ప్రాంతాలలో కూడా అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులకు దిగినట్లు వెల్లడైంది. వీటి వివరాలు వెల్లడికాలేదు. ఇరాక్‌లోని ఐన్ అల్ అసాద్‌లో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్ వద్ద ఉన్న వైమానిక రక్షణ వ్యవస్థను రక్షించుకునేందుకు అమెరికా రక్షణ వర్గాలు చర్యలు చేపట్టాయి. ఈ మేరకు వైట్‌హౌస్ ప్రకటన వెలువరించింది.

## ఏడాదిన్నర అవుతున్నా.. ఏం చేస్తున్నారు?




హైదరాబాద్ :స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హై కో ర్టు తీర్పును రిజర్వు చేసింది. రాష్ట్రంలోని సర్పంచ్‌ల పదవీ కాలం జనవరి 31, 2024వ తేదీన ముగిసింది. నాటి నుంచి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలన్న నిబంధన మేరకు నల్గొండ, ని ర్మల్, జనగాం, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం జస్టిస్ మాదవిదేవి వి చారణ చేపట్టారు. గత డిసెంబర్‌లో జరిగిన విచారణలో ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా తేదీలు వెల్లడిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ దానికి అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ల త రపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. పంచాయతీలకు పాలక వర్గం లే కుండా ఉండవద్దని సుప్రీం కోర్టు తీర్పులు చెపుతున్నట్లు వారు కోర్టుకు తెలిపారు. నిబంధనల ప్రకారం ఎన్నికలైనా నిర్వహించండి, లేదా పాత సర్పంచులనే కొనసాగించాలని పిటిషనర్లు తమ వాదనను వినిపించారు. దీనిపై రా ష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వాదనలు వినిపించగా, పంచాయతీల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర అవుతున్నా ఏం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.న్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపిందని మరి ఇప్పటి వరకు ఎందుకు నిర్వహించలేదని హైకోర్టు నిలదీసింది. రాష్ట్రంలో కులగణన సర్వే కారణంగా జాప్యం జరిగిందని, మరో 30 రోజుల గడువు కావాలని ప్రభుత్వం తరపున న్యాయవాది ధర్మాసనాన్ని కోరగా, నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపకుండా ఏం చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని హైకోర్టు నిలదీసింది. ప్రభుత్వం ఆలస్యం చేస్తే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. దీంతో పోలింగ్ కేంద్రాలు, భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వ సహకారం అవసరమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ప్రభుత్వం తమ ప్రక్రియను పూర్తి చేస్తే ఎన్నికల నిర్వహణ చేపడతామని స్పష్టం చేసింది. ఎన్నికలు నిర్వహించడానికి 60 రోజుల గడువు కావాలని ఎన్నికల సంఘం కోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

# మంత్రి "జూపల్లి" గారు మీ కంటి కి.. మేము కనిపించుట లేదా..?

**కొల్లాపూర్, జూన్ 23 (నేటి సత్యం ప్రతినిధి:యస్.పి.మల్లిఖార్జున సాగర్)**మంత్రి గారు మీ కంటి కి మేము కనిపించుట లేదా..? మా సేవలు మీకు అవసరం లేదా..? అని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కరుడు కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతలు కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు ను ప్రశ్నిస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న పలువురు సీనియర్ నాయకులను కాదని కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల నామినేటెడ్ పదవులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవు లకు తన వర్గ నేతలుగా ముద్రపడిన గత బిఆర్ఎస్ పార్టీ నాయకులకే కేటాయించడం పట్ల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమలో తాము మదన పడుతూ మంత్రి మహాశయ మేము మీకు కనిపించుట లేదా ..? అని ప్రశ్నిస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గతం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రము గా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఉన్న ఏకైక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ని గతం లో జరిగిన కొల్లాపూర్ మునిసిపాలిటీ ఎన్నికలలో అప్పటి కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ అసమతి నాయకుడిగా ఉన్న జూపల్లి కృష్ణారావు వర్గము లో ఉండి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కొల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ అయిన కొల్లాపూర్ మున్సిపాలిటీ కేంద్ర నివాసి పట పర్ల శ్రీదేవి గౌడ్ ను మంత్రి జూపల్లి కృష్ణారావు నామినేటెడ్ గా ఎన్నిక చేశారు.

అలాగే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో మరో రెండు మండల కేంద్రాలైన వీపనగండ్ల , పెద్దకొత్తపల్లి మండల కేంద్రాల ను కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీ లు నూతనము గా ఏర్పాటు





చేస్తూ ఆయా మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుదర్శన్ రెడ్డి, దండు నరసింహలను మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేటెడ్ చేశారు.

కాగా ఇన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ నుండి నామినేటెడ్ పదవులైనా తమకు లభిస్తాయని గత 30 ఏళ్లుగా ఏ పార్టీలకు వెళ్లకుండా అధికారము ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల కు మంత్రి జూపల్లి కృష్ణారావు తమ పేర్లను ప్రతిపాదన చేయకుండా గతం లో తన వర్గ నాయకులుగా బి ఆర్ ఎస్ పార్టీ లో కొనసాగుతూ వచ్చి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులను మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గా ఎంపిక చేయడం పట్ల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ అసంతృప్తులను వ్యక్తం చేస్తున్నారు. కొత్త నీరు వచ్చి పాత నీరును పారదోలినట్లు ఎన్నో ఎండ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితమై కేవలం అందిస్తున్న తమ సేవలను మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తించకుండా తాను ఏ పార్టీ లోకి జంపు అయితే, ఆ పార్టీ ఈ పార్టీ లోకి తన తో పాటు జంప్ అవుతూ తన వెంట వచ్చిన కొత్త వ్యక్తులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గా ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమైన తమ ను చులకన చేయడం తక్కువ గా అంచనా చేయడమే మంత్రి జూపల్లి కృష్ణారావు అభిమతం గా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ అసంతృప్తులను వ్యక్తం చేస్తున్నారు. చింత సచ్చినా పులుపు చావదు అన్నట్లు తమకు పదవులు రాకున్నా తాము కాంగ్రెస్ పార్టీని విడిపోయేది లేదని కానీ తమ అసంతృప్తులు మంత్రి జూపల్లి కృష్ణారావు కు సెగ తగలక తప్పదు అని, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ నామినేటెడ్ పదవులు రాక మంత్రి జూపల్లి కృష్ణారావు చులకన కు గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ లో తాము బాధపడుతూ తమ బాధలను, అసంతృప్తులను వ్యక్తం చేస్తున్నారు.

# ఎందరు జర్నలిస్టులు చస్తే... ఇండ్ల స్థలాలు ఇస్తారు...?

**కొల్లాపూర్, జూన్ 23 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** దమ్మిడి ఆదాయం లేకున్నా.. గంట పురుషత్ లేకున్నా అహర్ నిశ లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన అనుసంధానం గా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగు లోకి తెస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల దరి కి చేరుస్తూ నిత్యం శ్రమజీవులు గా పనిచేస్తున్న ఎందరో జర్నలిస్టులు అశువులు భాస్తున్నా ప్రభుత్వం, పాలకులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం లేదని కొల్లాపూర్ లో జర్నలిస్టులు తమ బాధలను వ్యక్తం చేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్ తో ఈ నెల 25వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో జర్నలిస్టులు తలపెట్టిన "రిలే నిరాహార దీక్షల" కార్యక్రమ ఏర్పాట్ల సన్నాహక సమావేశము ను జర్నలిస్టులు సోమవారం రోజు కొల్లాపూర్ లో నిర్వహించారు.

ఇట్టి సమావేశం లో టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, కన్వీనర్ జలకము మదిలేటి, జిల్లా నాయకులు యస్.పి. మల్లికార్జున సాగర్ లు మాట్లాడుతూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 40 ఏళ్లుగా పనిచేస్తున్న ఎంతో మంది విలేకరులకు ప్రభుత్వ పరం గా ఈ నాటికి ఎలాంటి ఇళ్ల స్థలాలను ఇండ్లను మంజూరు చేయలేదని వారన్నారు.

దమ్మిడి ఆదాయం లేకున్నా గంట పురుషత్ లేకుండా 24 గంటలు ప్రజా సమస్యలను వెలుగు లోకి తెస్తు, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ నిత్య శ్రామికులుగా శ్రమిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలను మంజూరు చేయుటలో కొల్లాపూర్ కు గత 30 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు, మంత్రి ఎలాంటి కృషి చేయడం లేదని వారన్నారు.

సంపాదన లేని జర్నలిస్టులు ప్రైవేటు గా ఇండ్లను కిరాయి తీసుకుని అందులో జీవిస్తూ ఇండ్ల కిరాయిలు కట్టలేక కుటుంబాన్ని పోషించుకోలేని ఆర్థిక ఇబ్బందులకు తట్టుకోలేక గతం లో సీనియర్ జర్నలిస్టులు గుర్నాథరావు , కొట్ర శివయ్య, మారమునగాల వెంకటరమణ, నిరంజన్ తదితర జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని వారన్నారు.

ఇలా ఇంకా ఎంతమంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తారో...? అర్థం కావడం లేదని జర్నలిస్టులు తమ బాధలను వ్యక్తం చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు గతం లో కొల్లాపూర్ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వరరావు, కొత్త రామచంద్రరావు ల హయాము లో ప్రస్తుత ఆర్టీసీ డిపో వెనుక ఉన్న ప్రభుత్వ స్థలం లో , అలాగే కటికనేని మధుసూదన రావు కొల్లాపూర్ ఎమ్మెల్యే గా ఉన్న సమయం లో ప్రస్తుత కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందున్న ప్రభుత్వ స్థలము లో



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేశారు.

అయితే అలా మంజూరైన స్థలాలలో జర్నలిస్టులు ఇండ్లను నిర్మించుకునే లోగానే ఆ తర్వాత వచ్చిన పాలకులు, కొల్లాపూర్ ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ తమకు అనుకూలం గా ఉన్న వ్యక్తులకు, వ్యవస్థల ఏర్పాటు కు అట్టి స్థలాలను మార్పిడి చేసుకున్నారని విలేకరులు తెలియజేశారు.

ఆ తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యే గా, రాష్ట్ర మంత్రి గా కొనసాగుతూ వచ్చిన జూపల్లి కృష్ణారావు 30 ఏళ్ల ప్రజా ప్రాతినిధ్యం లో కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలను మంజూరు చేయించ లేక పోయారని జర్నలిస్టులు తెలియజేశారు. ఆ తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యే గా ఎన్నికైన బీరం హర్షవర్ధన్ రెడ్డి (బి ఆర్ ఎస్ ) హాయాము లో గుడ్డి లో మెల్ల గా జర్నలిస్టుల డిమాండ్ మేరకు కొల్లాపూర్ మండలము చౌట బెట్ల గ్రామ శివారు లో ఉన్న సర్వే నెంబర్ 72 లో జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాల పంపిణీ కొరకు ప్రభుత్వ స్థలము ను అధికారులు సేకరించి అట్టి స్థలము ను జర్నలిస్టులకు పంపిణీ చేయడానికి ప్రొసిడింగ్సు కూడా విడుదల చేయించారని జర్నలిస్టులు తెలియజేశారు.

అయితే సర్వే నెంబర్ 72 లోని ప్రభుత్వ స్థలాలను జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు కొరకు పంపిణీ చేసే లోగా నే ఎన్నికలు రావడం తో జర్నలిస్టుల ఇళ్లస్థలాల పంపిణీ కార్యక్రమం అప్పటికప్పుడు వాయిదా పడినది. ఆ తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రి గా తిరిగి ఎన్నికైన జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తానని జర్నలిస్టులకు పలుమార్లు హామీలు ఇచ్చినా ఆయన ఎమ్మెల్యే గా మంత్రి గా గతం లో 30 ఏళ్లు, ప్రస్తుతం రెండు సంవత్సరాలు పూర్తీ కావస్తున్నా ఈనాటి కీ కూడా సర్వేనెంబర్ 72లో సేకరించి ప్రొసీడింగ్సు కూడా విడుదల చేసి ఉన్న అట్టి స్థలం లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల నిర్మాణం కొరకు స్థలాలను మంజూరు చేయక, జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని జర్నలిస్టులు తమ బాధలను వ్యక్తం చేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లో సొంత ఇంటి నిర్మాణాలు లేక జర్నలిస్టులు గత 35 ఏళ్లు గా పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దృష్టి లో పెట్టు కొని ఇప్పటికైనా కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గతం లో స్థలము సేకరించి ఉన్న సర్వేనెంబర్ 72 లోని ప్రభుత్వ స్థలాలను కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయిస్తూ పక్కా గృహ నిర్మాణం ల కొరకు వెంటనే ఇళ్ల స్థలాలను మంజూరు చేయించి గతంలో కొల్లాపూర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని మంత్రి జూపల్లి కృష్ణారావు నిలబెట్టుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, కన్వీనర్ మద్దిలేటి, జిల్లా నాయకులు ఎస్పీ మల్లికార్జున సాగర్ లు తదితర జర్నలిస్టులు కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేస్తు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణాల కొరకు స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్ తో జర్నలిస్టులు ఈనెల 25వ తేదీన కొల్లాపూర్ లోని ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమములో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ సంఘాలకు అతీతం గా పాల్గొని ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలు మంజూరు చేసేటందుకు కృషి చేయాలని సమావేశం లో రామచందర్, మద్దిలేటి, మల్లికార్జున సాగర్ తదితర జర్నలిస్టులు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టు సోదరులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం లో రామచందర్, మద్దిలేటి, మల్లికార్జున సాగర్ లతో పాటు కురుమయ్య, కారంగి గోవిందు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ఊపిరి, సిపిఐ ఎర్రజెండా

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి. నేటి సత్యం. జూన్ 23**ప్రజా సమస్యలపై ప్రతిఘటన పోరాటాలకు కార్యకర్తలు శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ పిలుపునిచ్చారు.సోమవారం నాడు బిజినపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 18వ, మండల మహాసభ సందర్భంగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ విగ్రహం కాడ పార్టీ జెండా ఏం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జెండాను ఎగరవేశారు, అనంతరం ఎం జె ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీనిర్వహించారు, కామ్రేడ్ బాల రసింహ ఆవిష్కరించారు. అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో జరిగిన 18వ, మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా ఎం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత మత ఘర్షణలు పెట్టరేగిపోయి మతసామరస్యానికి ఆటంకంగా ప్రమాదకరంగా మారాయి అన్నారు. నల్లధనం వెలికితీత, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అమలు, ధరలను నియంత్రణ అన్నింటినీ గాలికి మోడీ సర్కార్ వదిలేసిందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని ఆయన చెప్పారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న




బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు మహిళలు మన ప్రాణాలకు రక్షణ కరువైందని అలాగే ఇటీవల మిషన్ గర్ పేరున హింసకాండ కు పాల్పడుతూ మావోయిస్టులను దారుణంగా హమారుస్తుందని, చెంచు గిరి జనులను హత్య చేస్తుందని అటవీ ప్రాంతాన్ని ఖాళీ చేయించి ఆ సంపదను వేల కోట్ల రూపాయలు చేసే విలువైన సంపదను ఆదాని అంబానీలకు నిస్సిగ్గుగా కట్ట పెడుతుంది అన్నారు. దేశంలో ఇప్పటికీ 40% పైగా ప్రజలకు సెంటు భూమిలేదన్నారు. ఒకనాడు కమ్యూనిస్టు పార్టీ పోరాడు కాంగ్రెస్ మెడలు వంచి గైరాన్ సీలింగ్ భూములను పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల సంరక్షణ చట్టం కమ్యూనిస్టు పార్టీ సాధించి వేయనని ఆయన పేర్కొన్నారు. దేశం కి రాష్ట్రానికి బిజెపి విధానాలు అతి ప్రమాదకరంగా తయారైనయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ విధానాలు కొనసాగుతున్నాయని వీటిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలుపరచడం లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా 6 గ్యారంటీలన్నీ ఏవి సక్రమంగా అమలు పరచకుండా పక్కన పెట్టిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని, కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పింఛన్లు ఇవ్వాలని, పెంచి ఇస్తామన్న హామీని అమలు పరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో కల్వకుర్తి పట్టణంలో సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహించి తలపెట్టినట్లు వాటి జయప్రదానికి ప్రతి కార్యకర్త ప్రతి అభిమాని కృషి చేయాలని తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి, వార్ల వెంకటయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల,చంద్రమౌళి, టీ నరసింహ,, ఈర్ల చంద్రమౌళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ మండల కార్యదర్శి పి ,కృష్ణ జీ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేసుమోల్ల శివకృష్ణ, సిపిఐ మండల తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్. పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వద్ల వెంకటేష్ గౌడ్



**శేర్లింగంపల్లి. నేటి సత్యం. జూన్ 23**124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో 18 లక్షల అంచనా వ్యయంతో మరియు పాపమ్మ కాలనీ లో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా యుద్ధ దాడులను తీవ్రంగా వ్యతిరేకించండి

## జూన్ 24 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ నిరసన ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయండి

## యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు




**హైదరాబాద్. నేటి సత్యం. జూన్ 23** గత రెండు మూడు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కు అండదండగా సాగిస్తున్న భయంకరమైన యుద్ధ దాడులను ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి గాదగోన రవి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కోరినారు. ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి హైదరాబాద్ యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ఈ ప్రకటనలో.అమెరికా ఇజ్రాయిల్ యొక్క అనైతిక రెచ్చగొట్టే విధానం ద్వారా మొత్తం ఆసియా ఖండాన్ని యుద్ధ మంటల్లోకి నెట్టడమే కాకుండా ఈ యుద్ధోన్మాద చర్య ప్రపంచ శాంతికి కూడా విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఇజ్రాయులకు అండగా అమెరికా ఇరాన్ పై యుద్ధం కు దిగిందని మొత్తం ప్రపంచానికి తెలుసు.

ఇజ్రాయిల్ ప్రపంచ శాంతి కాముకులను ప్రజలను ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి తో సహా అన్ని అంతర్జాతీయ సంస్థలను అగౌరవపరచడం ద్వారా పాలిస్తీనీయన్ల ను ఊచకోత కోసి విధ్వంసం సృష్టించడమే కాకుండా మధ్య ప్రాచ్యం లోని అన్ని దేశాలను యుద్ధం లోకి నెట్టింది. దీనికి విరుద్ధంగా అమెరికా నిఘా విభాగం అధికారి తులసి గబ్బర్డ్ ఇరాన్ అనుబాంబు తయారు చేయలేదని ఈ సంవత్సరంలో మూడుసార్లు ప్రకటించారు. ఆ సామర్థ్యం ఇరానుకు లేదని అన్నారు ఐ ఏ ఈ ఏ ( అంతర్జాతీయ అణుశక్తి) ఇరాన్ ఎటువంటి అనుబాంబులను తయారు చేయడం లేదని దాని అన్ని అణు విద్యుత్ ఉత్పత్తి సౌకర్యాల తనిఖీ లో అన్ని విధాలుగా సహకరిస్తుందని ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రేసి మూడు రోజుల క్రితం అన్నారు. ఇరాన్ అను ఆయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం ( %చీూ%) పై కూడా సంతకం చేసింది. ఐక్యరాజ్యసమితిలోనూ అనుబాంబులను తయారు చేయనని ఇరాన్ హామీ ఇచ్చింది కానీ అన్ని న్యాయ సూత్రాలను , ఐక్యరాజ్యసమితిని, భద్రతా మండలిని ధిక్కరించి అమెరికా చేస్తున్న యుద్ధ దాడులను భారత ప్రభుత్వం దృఢంగా నిలబడి వ్యతిరేకించాలి.ప్రపంచ శాంతికాముకులందరినీ ఏకం చేసి అమెరికా యుధోన్మాదాన్ని నివారించాలని యంసిపిఐ(యు )తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

దేశ రాష్ట్ర ప్రజల సంఘీభావాన్ని కోరుతూ జూన్ 24వ తేదీన ఇరాన్ పై అమెరికా ఏకపక్ష సామ్రాజ్యవాద యుద్ధోన్మాద దాడులను వ్యతిరేకిస్తూ ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలను చేపట్టాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

# రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తాను...



కొల్లాపూర్, జూన్ 23 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)నాగర్ కర్నూల్ జిల్లా లోని రైతు మిల్లర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ, రైస్ మిల్లర్ల ఆర్థిక అభివృద్ధికి తన వంతు గా కృషి చేస్తానని నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి అన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా లోని రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షునిగా కొల్లాపూర్ పట్టణ నివాసి ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి ఏకగ్రీవము గా ఎన్నికయ్యారు.

ఈ సందర్భం గా కొల్లాపూర్ లో నవీన్ కుమార్ శెట్టి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లోని కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్ కర్నూల్, కల్వకుర్తి తాలూకాలలో 102 రైస్ మిల్లర్లు ఉన్నట్లు ఇట్టి రైస్ మిల్లర్ల కు ఏమైనా సమస్యలున్నా, వాటి పరిష్కారం కొరకు తన వంతు గా కృషి చేస్తానని అలాగే రైస్ మిల్లర్ల ఆర్థిక అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం కోశాధికారిగా ఉంటూ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి కి కొల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆకుతోట సుదర్శన్ శెట్టి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆకుతోట శేషయ్య శెట్టి, సవాళ్ల శివ నారాయణ శెట్టి, గుడిపాటి సూర్యనారాయణ శెట్టి లు తమ అభినందనలను తెలియజేశారు.

# తరగతి గదులు నూతన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గారు



**నేటి సత్యం. నాగర్ కర్నూల్. జూన్ 23** ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతన తరగతి గదులు నిర్మాణానికై శంకుస్థాపన చేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లు రవి గారు..
అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు,బాలాజీ సింగ్ టీపీసీసీ అధికార ప్రతినిధి
ఎక్స్ జడ్పీ వైస్ చైర్మన్ గారు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్స్, 3 వ వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

# ఎన్నికల హామీలను అమలు చేయాలి. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి.

### విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి.

### డి హెచ్ పి ఎస్ అనిల్ కుమార్

**నేటి సత్యం. హైదరాబాద్. జూన్ 23** హైదరాబాదు: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ఆఫీస్ బేరర్ సమావేశం సోమవారం రోజున కె యేసు రత్నం అధ్యక్షతన హిమాయత్ నగర్, రాజ్ బౌద్ధూర్ గౌరు హాల్లో జరిగింది.దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారు పాక అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. దళితులకు సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిర్వీర్యం చేశారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లబ్ధిదారునికి కూడా రుణం ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇండస్ట్రియల్ ద్వారా ఇచ్చే రుణాలను నిలిపివేశారని గత నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని అన్నారు. నిరుద్యోగ యువకులకు సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాది పనులు పేదలకు దొరకడం లేదని సరియగు కూలీ ఇవ్వడం లేదని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సమస్యలపై ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుబాటులో లేదని ప్రభుత్వ దవాఖానాలలో సర్వేలు నిర్వహించి పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడానికి పోరాడుతామని తెలిపారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండవ మహాసభలను ఆనివారణ కారణాల చేత తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అనిల్ కుమార్ తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు కే యేసు రత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాల విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఏ రాజు కుమార్, జే కుమార్ స్వామి, కే సహదేవ్, వై ఉషశ్రీ, టి రామకృష్ణ, కే రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా పౌరులు ఉద్యమించాలి

### సహజ వనరుల దోపిడీని అడ్డుకున్నందుకే మావోయిస్టులు, గిరిజనుల హత్యలు:

### ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి,అరెస్ట్ చేసిన పోలీసులు:

### ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి







**నేటి సత్యం హైదరాబాద్. జూన్ 23**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా నుండి రాజ్ భవన్ కు ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలను అడ్డుకుని,పోలీసులు అక్రమ అరెస్టు చేశారు.తోపులాటలో పలువురు నేతలకు గాయాలు అయ్యాయి. అరెస్ట్ చేసిన నేతలను పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దండకారణ్యం తుపాకుల గర్జనతో దద్దరిల్లుతున్నదని, మావోయిస్టులతో పాటు గిరిజనుల నెత్తురు ఏరులై పారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరు నెలలుగా ఏకధాటిగా కొనసాగుతున్న కూంబింగ్ ఆదివాసీ గూడాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నదని, చిన్న అలికిడి జరిగినా, బూట్లచప్పుడు వినిపించినా భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొందని. 'మావోయిస్టు రహిత భారత్' కోసమంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్' నిజంగా నక్సల్ను నిర్మూ లించడం కోసమేనా? అదే నిజమైతే ఆదివాసులను అడవుల నుంచి తరిమేయడం దేనికి? యథేచ్ఛగా మానవ హక్కుల్ని ఉల్లంఘిస్తూ చేస్తున్న ఈ మారణ హోమం వెనుక ఉన్న ఉద్దేశమేంటి? ప్రజల్లో ఉద్భవిస్తున్న ఇలాంటి ప్రశ్నలకు కేంద్ర సర్కార్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎందుకంటే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి ప్రభుత్వాలెన్నో మారినా మునుపెన్నడూ లేని విధంగా దేశంలో రాజ్యహింస పెచ్చరిల్లిందని, దీనికి కారణాలేంటని లోతుగా పరిశీలిస్తే, అడవుల్లో మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఉన్న ఖనిజ నిక్షేపాలు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పనంగా అటవీ సంపదను దోచి పెట్టేందుకే ఈ నరమేధం. 'ఖనిజ' వేట అందులో భాగమేనని వారు ఉద్ఘటించారు. ఛత్తీస్ గడ్ లో బొగ్గు, ఇనుము, సున్నపు రాయి, డోలమైట్, బాక్సైట్ నిక్షేపాలకు ప్రసిద్ధి. దేశంలో టిన్ ఖనిజాన్ని ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం ఇదేనన్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపదపై దేశ బడా కార్పొరేట్ల కన్నుపడిందని, అత్యున్నత స్థాయి గ్రేడ్ ఇనుప ఖనిజం (హెమటైట్) ను వారికి కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం ఒప్పందం కూడా చేసుకుందని వారు తెలిపారు. ఈఏడాది జనవరిలో ఏడువేల ఎకరాల్లో నాలుగు పదమూడవ ఖనిజ బ్లాకుల వేలానికి సిద్ధమైందని, అయితే ఈ ఖనిజ తవ్వకాలతో ఎక్కువ నష్టం జరిగేది అక్కడ నివసించే ఆదివాసులకేనన్నారు. అడవివి, వారిని విడదీసి చూడలేమని,ఈ తెగలను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సర్కార్లు చేయని కుట్రలేదన్నారు. ఆపరేషన్ కగార్ అంశాన్ని దేశంలోని పౌరులు నిశితంగా అధ్యయనం చేయాలని తెర వెనుక జరుగుతున్న పరిణామాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, దేశ సంపద ప్రజలందరికీ చెందాలే తప్ప బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ లకు కాదని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాస్తున్న నరేంద్రమోదీ విధానాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని వారు తెలిపారు.

ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్,చేపూరి కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలక్రిష్ణ, చిలుక రాజ్ శ్రీను, సల్మాన్ బేగ్, శివ కుమార్, మహమూద్, మాజీద్, కొందూరి వెంకటేష్, అశోక్, బిచ్చల శ్రీనివాస్,హేమంత్, నయీమ్, అశోక్,వెంకటేష్, సురేష్, మధు, మధుకర్,శోభన్, వీరన్న, వెంకట్, రజనీకాంత్, నాగేశ్వరరావు, సంజయ్,వర్మ, గణేష్ లతో పాటు 30మంది పాల్గొన్నారు.

**అరెస్ట్ చేసిన ఏఐవైఎఫ్ నేతలను పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ. నర్సింహా**

ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ చేపట్టిన రాజ్ భవన్ ముట్టడిలో అరెస్ట్ చేసిన నేతలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా పంజాగుట్ట పోలీస్ ఠాణాలో పరామర్శించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులు, గిరిజనులపై చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్ లన్నీ ప్రభుత్వ హత్యలేనని వారు ఆరోపించారు. అరెస్ట్ చేసిన నేతలను బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అమెరికా సామ్రాజ్యవాద నికి వ్యతిరేకంగా.. ఉద్యమించాలి సిపిఐ




**నేటి సత్యం.హైదరాబాద్ జూన్ 23** రాన్ పై సామ్రాజ్యవాద అమెరికా చేసిన బాంబుదాడులను ఖండిస్తూ రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లా కేంద్రాల్లో రేపు (జూన్ 24న) వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలలో వామపక్ష పార్టీల శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కూనంనేనీ సాంబశివరావు (సిపిఐ), జ్హాన్ వెస్లీ (సిపిఎం), పి.సూర్యం (సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ), పోటు రంగా రావు (సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,) గాదగోని రవి (సి పి ఐ యు), మామిండ్ల రమేష్ రాజా (సిపిఐ ఎంఎల్ లిబరేషన్), సిహెచ్ మురహరి (ఎస్ యు సి ఐ (సి)), జానకి రాములు (రివల్యూషనరీ సోషియస్ట్ పార్టీ), బి. సురేందర్ రెడ్డి (ఫార్వర్డ్ బ్లాక్,) ప్రసాద్ అన్న (సిపిఐ ఎంఎల్) సమిష్టిగా ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ప్రపంచ శాంతి కోరుకునే వారు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేసి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా అమెరికా దాడులకు పాల్పడుతున్నదని, ఇరాన్అణ్వాయుదాలు తయారుచేస్తున్నాయనడానికి తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ మరియు అమెరికా ఇంటలిజెన్స్ సంస్థలు వెల్లడించినా కూడా, అణ్వాయుధాలు తయారు చేస్తున్నదనే నెపంతో ఈ దాడికి అమెరికా పూనుకోవడం ఉద్రిక్తతలను రెచ్చగొట్టడమేనని తెలిపారు. సామ్రాజ్యవాద అమెరికా దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమాలలో అన్ని జిల్లా కేంద్రాలలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మండలాల... రథ సారథులు వీరే..

**కొల్లాపూర్, జూన్ 23( నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్).**

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని ఏడు మండలాల కు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయడానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమించడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు కొంత మంది పేర్లను ప్రకటించినట్లు వార్తలు వెలబడుతున్నాయి.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ( మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) లో కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, చిన్నంబావి, పెంట్లవెల్లి, వీపన గ%శీ%డ్ల, కోడేరు, పాన్గల్ 7 మండలాలు ఉన్నాయి.

ఇట్టి 7 మండలాలలో కొల్లాపూర్ మండలానికి బచ్చులకూర బాలరాజు (రామాపూర్ గ్రామ నివాసి) పెంట్ల వెల్లి మండలానికి


బచ్చులకూర బాలరాజు (కొల్లాపూర్).


మధుగం నరసింహ యాదవ్ (పెంట్ల వెల్లి).


డాక్టర్ గోదెల వీరయ్య యాదవ్ (వీపన గండ్ల).


చంద్రశేఖర్ యాదవ్ (చిన్నంబావి).


పగిడాల చిన్నయ్య (పెద్దకొత్తపల్లి).

మధుగం నరసింహ యాదవ్ (మల్లేశ్వరం గ్రామ నివాసి), చిన్నంబావి మండలానికి చంద్రశేఖర్ యాదవ్ ను, వీపనగండ్ల మండలానికి డాక్టర్ గోదెల బీరయ్య యాదవ్ ( వీపనగండ్ల గ్రామనివాసి), పెద్దకొత్తపల్లి మండలానికి పగిడాల చిన్నయ్య ( గంట్రావుపల్లి గ్రామ నివాసి), అలాగే కోడేరు మండలానికి మల్లయ్య ను, పాన్గల్ మండలానికి మధుసూదన్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు నియమించడానికి పచ్చ జెండాను ఊపినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలియజేస్తున్నాయి.

## టీచర్ల బదిలీలను తక్షణమే రద్దు చేయాలనీ విద్యార్థుల, ఎస్ఎఫ్ఐ నేతల ఆందోళన.




**కొల్లాపూర్, జూన్ 23 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం వీపనగండ్ల మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుండి డిప్టేషన్ పై ఇతర ప్రాంతాలకు బదిలీ అయి వెళుతున్న ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం వీపనగండ్ల మండల కేంద్రం (వనపర్తి జిల్లా పరిధి) లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ డిప్యూటేషన్ల పై ఇతర ప్రాంతాలకు బదిలీ పై వెళు తున్న ఇంగ్లీష్ టీచర్ మహిపాల్ రెడ్డి, సోషల్ టీచర్ ఇంద్రయ్య ల డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని వీపనగండ్ల మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయము ముందు పాఠశాల విద్యార్థులు,ఎస్ఎఫ్ఐ నేతలు సోమవారం బైఠాయించి ఆందోళనలను చేపట్టారు. అనంతరం టీచర్ల డిప్యూటేషన్ను రద్దు చేయాలనే డిమాండ్ తో కూడిన వినతి పత్రం ను తహసిల్దార్ కార్యాలయ అధికారులకు విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు అందజేశారు. ఈ సందర్భం గా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆది మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం కోసం ప్రభుత్వం ఒకపక్క బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మరోపక్క ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు పాఠాలు బోధించకుండా డిప్యూటేషన్ లపై తమకు అను కూలం గా ఉన్న ప్రాంతాల లోకి వెళ్లేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నం లు చేయడం, అందుకు మద్దతు గా జిల్లా విద్యాశాఖ అధికార యంత్రాంగం డిప్టేషన్ లపై ఉపాధ్యాయులు వెళ్లేందుకు సహకరించడం ప్రభుత్వ పాఠశాలలలో విద్యా వ్యవస్థను కుంటు పరచడమే అని ఆయన ఆందోళనలను వెలిబుచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు డిప్యూటేషన్ల పై వెళు న్న టీచర్లకు వత్తాసు పలుకుతూ పైరవీ కారుల కు సహకరించడం సిగ్గుచేటు, అత్యంత సిగ్గుచేటైన విషయమని దీనిని చూస్తూ ప్రభుత్వము ఉదాసీనము గా వ్యవహరిస్తుండడం కూడా అత్యంత శోచనీయకర విషయమని ఆది విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు తమకు అను కూలం గా ఉన్న పాఠశాలలకు డిప్యూటేషన్ల పై వెళితే ప్రభుత్వ పాఠశాలలలో చదువు కొనేందుకు వచ్చిన విద్యార్థుల చదువులు సాగేదెట్లా..! అని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయుల డిప్యూటేషన్లకు సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులు కాసంత "సోయి" తో ఆలోచించాల్సిన విషయమని ఆది అన్నారు.

ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేయడమే కాకుండా మూతపడే విధం గా విద్యాశాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు అని,అందుకు నిదర్శనం టీచర్ల డిప్యూటేషన్లకు విద్యాశాఖ అధికారులు సహకరించడమే అని దీనిని చూస్తూ ప్రభుత్వం ఉదాసీనము గా వ్యవహరిస్తుండడం అత్యంత శోచనీయమైన విషయమని ఆది అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వీపన గండ్ల మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి డిప్యూటేషన్ లపై ఇతర ప్రాంతాలకు వెళుతున్న టీచర్ల డిప్యూటేషన్లను రద్దు చేయాలని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వీపన గండ్ల మండల కార్యదర్శి ఎం.రామకృష్ణ, నాయకులు నవీన్, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్,ఈశ్వర్, ప్రజా సంఘాల నాయకులు ఆశన్న,వెంకటేశ్వర గౌడ్, సిహెచ్.వెంకటయ్య, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలి




**రంగారెడ్డి:జూన్ 23 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** సిపిఐ ఏ.ఆర్. దేవరాజ్ భవన్ రాజేంద్రనగర్ ఆఫీసులో జిహెచ్ఎంసి మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమావత్ సక్రు నాయక్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు కాపాడుకుందాం జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలని కోరుతూ. ఓ ప్రకటనలో తెలిపారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు రద్దు చేసిన పాత ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి షఫీ పాల్గొన్నారు

### శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా పూలతో ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు..



**. గన్నేరువరం, నేటి సత్యం న్యూస్:జూన్ 23 (ముడికే రమేష్ యాదవ్):** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శేట్టి సంపత్ మాట్లాడుతూ
ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాగాలు, రెండు చట్టాలు చెల్లవంటు నినదించిన స్వాతంత్ర సమరయోధులు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డా,, శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా గన్నేరువరం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి 11 చెట్టులు నాటి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులేల రాము అరికతం అనిల్ కుర్ర హరీష్ బొయిని వేణు రజినీకాంత్ అరుణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మామానసపుత్రులలో ఒకడుడు.
ఇతని పుత్రుడుడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుడుడు, విధాతకు ప్రాణుడుడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుడుడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుడుడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతడుడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహోత్రానికి అవసరమిన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హోమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా
పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని
పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హోమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి
"ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు" అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేక మక్షరం!
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
శ్రీవేంకటేశ్వరునిదివ్య లీలల లో మరికొన్ని తదుపరి సంపుటిలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్ఠాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

### ఇంద్రకీలాద్రి స్థలపురాణం

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

### దర్శన సమయాలు

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.


దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్తృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ- ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# కాలభైరవుడు ఎవరు? శివాలయం బయట ఎందుకు ఉంటాడు?

**కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మావిష్ణువులను ఆవహించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు.**



**భైరవః పూర్ణ రూపోహి శంకరస్యపరాత్మనః
మూఢాస్తంవై నజానంతి మోహితాశ్శివమాయయా**

.అంటుంది శతరుద్రసంహితం. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పదనాన్ని కొనియాడాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. పక్కనే కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయాలో పడేస్తాడట. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతామట. ఆ మాయాపొర తొలగిననాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కళ్ళెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయనీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి.

### ఎవరీ కాలభైరవుడు...

శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు. అంతలోనే...సృష్టికర్త చుట్టూ ఓ మాయాపొరను సృష్టించాడు పరమేశ్వరుడు. దీంతో, మనసులో ఏ మూలనో ఉన్న అహంకారం బయటికొచ్చింది. 'పిచ్చి మహర్షులూ! పరమతత్వం గురించి చెప్పేదేముంది? నేనే ఆ మహాతత్వాన్ని. స్వయంభువును నేను. విధాతను నేను. సృష్టిస్థితిలయ కారకుడినీ నేను. మీ ప్రశ్నకు జవాబు కూడా నేనే..' అంటూ ప్రగల్భాలు పలికాడు. అక్కడే ఉన్న విష్ణుమూర్తికి ఆ మాటలు వినిపించాయి. మాయకే మాయలు నేర్పగలిగిన విష్ణుమూర్తిని కూడా మాయాపొర కమ్మేసింది. 'కాదుకాదు...నేనే గొప్ప' అంటూ వాదానికి దిగాడు. ఇద్దరూ కలసి వేదాల దగ్గరికెళ్లారు. వేదాలు పురుషరూపాన్ని ధరించి 'యదంతస్థాని భూతాని యత్సర్వం ప్రవర్తరే...' - సకల ప్రాణుల్నీ తనలో లీనం చేసుకున్నవాడైన రుద్రుడే పరమతత్వం అంటూ ఆ వేదపురుషుడు పరమేశ్వరుడిని కొనియాడాడు. ఓంకారం కూడా శివుడే సర్వేశ్వరుడని నిర్ధారించింది. అంతలోనే...దివ్యతేజస్సుతో ముక్కంటి ప్రత్యక్షం అయ్యాడు. ఆ ఆకారాన్ని చూసి బ్రహ్మ ఐదో తల ఫక్కున నవ్వింది. దీంతో శివుడు ఆగ్రహంతో వూగిపోయాడు. భృకుటి ముడిపడింది. అందులోంచి భయంకరమైన ఆకారంతో ఓ కాలపురుషుడు ఆవిర్భవించాడు. అతడే కాలభైరవుడు. భయంకరంగా ఉంటాడు కాబట్టి భైరవుడన్న పేరొచ్చింది. పాపాల్ని పరిహరించేవాడిగా 'పాపభక్షు' అయ్యాడు. కాలభైరవుడికి కాశీనగరం మీద ఆధిపత్యాన్ని ప్రసాదించాడు మహాదేవుడు. శివుడి ఆదేశాన్ని అనుసరించి ...తన వేలిగోటితో బ్రహ్మ ఐదో తలను తెగ నరికేశాడు కాలభైరవుడు. కానీ, ఆ తల కిందపడిపోకుండా భైరవుడి చేతికి అంటుకుపోయింది. అంతలోనే విష్ణువు చుట్టూ తిరుగుతున్న మాయ కూడా తొలగింది. శివతత్వాన్ని నోరారా మెచ్చుకున్నాడు. దీంతో, నాగభూషణుడు శాంతించి విష్ణుమూర్తిని ఆలింగనం చేసుకున్నాడు. చేతికి అంటుకున్న బ్రహ్మకపాలాన్ని మాత్రం కాలభైరవుడు వదిలించుకోలేకపోయాడు. ముల్లోకాలూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాశీనగరంలో కాలుపెట్టగానే, మహాద్భుతం జరిగినట్టు...కపాలం వూడిపడింది. దీంతో కాలభైరవుడు ఆనంద తాండవం చేశాడు. కాశీక్షేత్రంలోని ఆ ప్రాంతమే 'కపాలమోచన' దివ్యతీర్థంగా ప్రసిద్ధమైంది. ఇక్కడ పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. ఈ తీర్థానికి ఎదురుగా కాలభైరవుడు కొలువుదీరాడు. స్థానికులు 'లాట్ భైరవ' అని పిలుచుకుంటారు. ఈ క్షేత్రంలో మహాభైరవాష్టమిని ఘనంగా జరుపుతారు. కార్తికమాసంలోని కృష్ణపక్ష అష్టమినే...కాలాష్టమిగా, కాలభైరవ జయంతిగా జరుపుకుంటారు. మార్గశిర కృష్ణపక్ష అష్టమిని మహాభైరవాష్టమిగా నిర్వహించుకునే వారూ ఉన్నారు. ఆ రోజు కాలభైరవుడి సన్నిధిలో జాగరణ చేస్తారు.

పరమశివుడి ఆదేశం ప్రకారం...కాలభైరవుడే కాశీ క్షేత్రాధిపతి. ఏ ఆలయానికి వెళ్లినా ముందుగా క్షేత్ర పాలకుడిని సందర్శించుకోవడం ఆచారం. ఇక్కడ అష్టభైరవుల ఆలయాలున్నాయి. విశ్వనాథుడి ఆలయానికి కొద్దిదూరంలో కాలభైరవమూర్తి దర్శనమిస్తాడు. రకరకాల భయాలతో బాధపడేవారు ఇక్కడ రక్షరేకులు కట్టించుకుంటారు. దేవుడికి నైవేద్యంగా మద్యాన్ని సమర్పిచడం ఈ క్షేత్ర ప్రత్యేకత. మణికర్ణికాఘాట్ ప్రాంతంలో కాలభైరవుడిని మశాన్ (శ్మశాన)బాబాగా కొలుస్తారు. ఉజ్జయినిలో వెలసిన కాలభైరవుడు కూడా మహాశక్తిమంతుడని భక్తుల విశ్వాసం. దిల్లీ నగరంలోనూ కాలభైరవ క్షేత్రం ఒకటుంది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరగాలి

**మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్**

**నేటి సత్యం.శంషాబాద్ జులై 23**

**షాద్ నగర్ పర్యటనలో ఎంపీడీకే అరుణ సంచలన వ్యాఖ్యలు**

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంబంధం ఉన్నవారిని గుర్తించాలి**

**భార్య భర్తల మధ్య కూడా సంభాషణలు వింటారా..?**

**స్వేచ్ఛను పూర్తిగా హరించారు**




ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం చాలా దారుణమని దీనిపై సీబీఐ విచారణ చేపట్టాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కమ్మదనం గ్రామంలో బిజెపి బూత్ కార్యకర్తల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఎంపీ డీకే అరుణ వెంట రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజగోపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం చాలా అసమంజసనీయమని ఆమె అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై గతం నుండి ఫిర్యాదులు చేస్తూనే వచ్చామని గుర్తు చేశారు. భార్యాభర్తల మధ్య జరిగిన సంభాషణలు కూడా రికార్డు చేశారని ఇది కూడా చాలా దుర్మార్గమని డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఒకరి పూర్తి స్వేచ్ఛను హరించడమే ఈ ట్యాపింగ్ వ్యవహారం అని ఆమె స్పష్టం చేశారు. రాజకీయ కారణాలు చెప్పి మామూలు కార్యకర్త ఫోన్ నంబర్లను కూడా ట్యాపింగ్ చేయడం దారుణమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ప్రాంతాల్లో ట్యాపింగ్ జరిగాయో దీని వెనుక ఎవరున్నారు వారు బయటకు రావాలంటే దీనిపై సిబిఐ విచారణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ వ్యవహారంపై తాడోపేడో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేకపోతే కేసును సిబిఐకి అప్పజెప్పాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి దేపల్లి అశోక్ గౌడ్ మోహన్సింగ్, విజయభాస్కర్ ఇస్నాతి శ్రీనివాస్ చేగు సుధాకర్ చెట్ల వెంకటేష్ వంశీకృష్ణ పేట అశోక్ రంగన్న గౌడ్ లష్కర్ నాయక్ అనిల్ గౌడ్ శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది పై మీద



**నేటి సత్యం.సరూర్నగర్ జూన్ 23**భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు సరూర్నగర్ మండల 16వ మహాసభ ఎస్ ఏ డాంగే భవన్లో ఈరోజు కమలమ్మ అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫైవ్ మీద గారు హాజరయ్యారు అనంతరం ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మహిళలు ఉద్యోగస్తులు కూలి పని చేసే మహిళలు ఇళ్లలో పని చేసే మహిళలు యజమానుల ఒత్తిడికి గురవుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని పనికి వెళ్లిన దగ్గర మహిళలకు వేధింపులు ఏమాత్రం తగ్గడం లేదని ఈమధ్య కాలంలో మహిళలపై అగత్యాలు, హత్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిని నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి అన్నారు మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి మహిళా సమాఖ్య భారత జాతీయ మహిళా సమాఖ్య అని ఆమె అన్నారు రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి అన్ని మహిళా సమాఖ్య శాఖలు మహాసభలు మండల మహాసభలు పూర్తిచేసుకుని రంగారెడ్డి జిల్లా మహాసభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సరూర్నగర్ మండల కార్యదర్శి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ సిపిఐ సరూర్నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్ హాజరు కావడం జరిగినది అనంతరం మహాసభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా సరూర్నగర్ మండల అధ్యక్షురాలిగా సుమలత ప్రధాన కార్యదర్శిగా కమలమ్మ తో పాటు 11 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలోమహిళా సమాఖ్య నాయకులు మంగ శోభ విజయలక్ష్మి షమీం తదితరులు పాల్గొన్నారు

# పార్టీ పటిష్ఠంగా ఉన్నప్పుడే మనందరికీ బలం..గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ గారు

**నేటి సత్యం.శేర్లింగంపల్లి జూన్ 23**పార్టీ పదవులలో నియమితులైన ప్రతి ఒక్కరు అందరినీ కలుపుకుపోతూ, డివిజన్ లోని ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని సూచించిన...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి డివిజన్ భారతీయ జనతా నూతన కార్యవర్గ నియామక కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ గారు, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ గారు

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మసీద్ బండ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ ప్రభారి కేశవరావు,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు శివాసింగ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ నూతన కార్యవర్గ నియామకం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ గారు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు సంక్షేమం గురించి బూత్ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు, రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి , అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి డివిజన్ లో కాషాయ జెండా ఎగరవేయాలని కోరారు, పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై, ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ, అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు,డివిజన్ కు సంబంధించిన బూత్ కమిటీలను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు. పార్టీ పటిష్ఠంగా ఉన్నప్పుడే మనందరికీ మంచి బలం ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాము అన్ని విధాల అండగా ఉంటామని, కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు అని అన్నారు.నూతనంగా ఎన్నికైన గచ్చిబౌలి డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులు పార్టీ మరింత బలోపేతంకు కృషి చేయాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, హేమ నళిని, కిషన్ గౌలి, నరేందర్ యాదవ్,




సంజీవ, సతీష్ గౌడ్, దుర్గారామ్ ,ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ముదిరాజ్, బబ్లూ సింగ్, కార్యదర్శులు రంజిత్ పూరి, రీతిక, దినేష్ యాదవ్ కోశాధికారి లలిత సూర్య సత్య సుధా ,ఎస్టీ మోర్చ అధ్యక్షులు దేవరకొండ గోపాల్, మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి , బీజేవైం అధ్యక్షులుగా సామ్రాట్ గౌడ్ , మరియు బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, మీన్ లాల్ సింగ్,నరేందర్ ముదిరాజ్, వరలక్ష్మి ధీరజ్ ,నరసింహ రావు, రవీందర్ రెడ్డి , నరేంద్ర గౌడ్, అమర్ యాదవ్ ,శ్యామ్ యాదవ్ , శివా , విశ్వనాథ్, విశాల్ సింగ్, శ్యాంలేట్ నందు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ౕా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు



ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్దతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్యయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

## ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన వంతెనలు ఇవి..

# దూరం నుంచి చూసినా గుండె గల్లంతే..!







మయన్మార్:ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర వంతెనలు అనేకం ఉన్నాయి. అలాంటి ప్రదేశాలకు వెళ్లాలంటే గుండె ధైర్యం ఎక్కువగా ఉండాలి. లేదంటే, దూరం నుంచి చూస్తేనే గుండె గుబేల్ మంటుంది. ఇక అలాంటి ప్రమాదకర వంతెనపై ప్రయాణిస్తే.. ఇక అంతే. పై ప్రాణాలు పైకే పోవటం ఖాయమనే చెప్పాలి..అలాంటివి ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన వంతెనల గురించి ఇక్కడ ఘూసా, నేపాల్ వేలాడే వంతెన: ఘూసాస్ హ్యాంగింగ్ బ్రిడ్జ్ అనేది ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ నేపాల్‌లోని ఘూసా పట్టణానికి సమీపంలో ఉన్న నదీ పరీవాహక ప్రాంతం పైన ఇటీవల నిర్మించిన, భయానక వంతెన. అత్యంత ఇరుకైన ఈ వంతెన దాని కింద ప్రవహించే నదికి చాలా ఎత్తులో ఉంది. – ఘూసా, నేపాల్ వేలాడే వంతెన: ఘూసాస్ హ్యాంగింగ్ బ్రిడ్జ్ అనేది ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ నేపాల్‌లోని ఘూసా పట్టణానికి సమీపంలో ఉన్న నదీ పరీవాహక ప్రాంతం పైన ఇటీవల నిర్మించిన, భయానక వంతెన. అత్యంత ఇరుకైన ఈ వంతెన దాని కింద ప్రవహించే నదికి చాలా ఎత్తులో ఉంది.

వంతెన, మయన్మార్: ప్రపంచంలోనే అతి పొడవైన టేకు చెక్క వంతెన, మాండలే ప్రాంతంలోని అమరాపుర టౌన్‌షిప్‌లో ఉంది. 1,200 మీటర్ల వంతెన 1850లో నిర్మించబడింది. ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, పొడవైన టేకువుడ్ వంతెనగా భావిస్తున్నారు. వందలాది మంది గ్రామస్తులు, సన్యాసులు పనికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చే సమయంలో వంతెనను ఉపయోగిస్తారు. ఇక్కడ ప్రయాణించాలంటే సూర్యోదయం ఉన్నప్పుడే వెళ్లగలం. వంతెన, మయన్మార్: ప్రపంచంలోనే అతి పొడవైన టేకు చెక్క వంతెన, మాండలే ప్రాంతంలోని అమరాపుర టౌన్‌షిప్‌లో ఉంది. 1,200 మీటర్ల వంతెన 1850లో నిర్మించబడింది. ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, పొడవైన టేకువుడ్ వంతెనగా భావిస్తున్నారు. వందలాది మంది గ్రామస్తులు, సన్యాసులు పనికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చే సమయంలో వంతెనను ఉపయోగిస్తారు. ఇక్కడ ప్రయాణించాలంటే సూర్యోదయం ఉన్నప్పుడే వెళ్లగలం. – మంకీ బ్రిడ్జెస్, వియత్నాం: మెకాంగ్ డెల్టా వియత్నాం మంకీ బ్రిడ్జ్‌లకు ప్రసిద్ధి చెందింది. ఇది మెకాంగ్ డెల్టా టూర్‌లలో ప్రతి విదేశీ యాత్రికుడికి మరపురాని అనుభూతిని అందిస్తుంది. దాదాపు ప్రతి దేశం స్థానిక ప్రజల సంస్కృతి ఆచారాలను ప్రతిబింబించే విలక్షణమైన వంతెనలను కలిగి ఉంది. ముఖ్యంగా వియత్నాంలోని మెకాంగ్ డెల్టా ప్రాంతంలో, చాలా మంది ప్రయాణికులు ప్రమాదకరమైన గేమ్‌లో పాల్గొంటున్నట్లుగా భావించే విచిత్రమైన వంతెనలు ఉన్నాయి. (ఫోటో క్రెడిట్:%జఱఅవీఖుఎమంకీ బ్రిడ్జెస్, వియత్నాం: మెకాంగ్ డెల్టా వియత్నాం మంకీ బ్రిడ్జ్‌లకు ప్రసిద్ధి చెందింది. ఇది మెకాంగ్ డెల్టా టూర్‌లలో ప్రతి విదేశీ యాత్రికుడికి మరపురాని అనుభూతిని అందిస్తుంది. దాదాపు ప్రతి దేశం స్థానిక ప్రజల సంస్కృతి ఆచారాలను ప్రతిబింబించే విలక్షణమైన వంతెనలను కలిగి ఉంది. ముఖ్యంగా వియత్నాంలోని మెకాంగ్ డెల్టా ప్రాంతంలో, చాలా మంది ప్రయాణికులు ప్రమాదకరమైన గేమ్‌లో పాల్గొంటున్నట్లుగా భావించే విచిత్రమైన వంతెనలు ఉన్నాయి. ×ఖు ఖుశ్రీశ్రీవఎ ఎఱఅవ దీతీఱఅస్త్రవం, జీు%– ఇయా వ్యాలీ వైన్ బ్రిడ్జెస్, జపాన్: ఇయా వ్యాలీ దాని వేలాడే వైన్ వంతెనలకు ప్రసిద్ధి చెందింది. దీనిని కజురాబాషి అని పిలుస్తారు. ఇవి ఇయా నదిపై వేలాడుతుంది. గతంలో, ఇయా లోయలో నది మీదుగా ప్రజలను, సరుకులను రవాణా చేయడానికి పర్వత తీగలతో (కజురాబాషి) 13 సస్పెన్షన్ వంతెనలు అవసరం. లోపలి లోయలో లోతుగా, మనుగడలో ఉన్న రెండు వంతెనలు ఇప్పటికీ ఒకదానికొకటి ఆనుకుని ఉన్నాయి.– ఇయా వ్యాలీ వైన్ బ్రిడ్జెస్, జపాన్: ఇయా వ్యాలీ దాని వేలాడే వైన్ వంతెనలకు ప్రసిద్ధి చెందింది. దీనిని కజురాబాషి అని పిలుస్తారు. ఇవి ఇయా నదిపై వేలాడుతుంది. గతంలో, ఇయా లోయలో నది మీదుగా ప్రజలను, సరుకులను రవాణా చేయడానికి పర్వత తీగలతో (కజురాబాషి) 13 సస్పెన్షన్ వంతెనలు అవసరం. లోపలి లోయలో లోతుగా, మనుగడలో ఉన్న రెండు వంతెనలు ఇప్పటికీ ఒకదానికొకటి ఆనుకుని ఉన్నాయి.

– హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్, పాకిస్థాన్: హుంజా నది హిమానీనదాల జలాల్లో ప్రయాణించి, కారాకోరం శ్రేణి కఠినమైన ప్రకృతి దృశ్యాన్ని కలుపుతూ ఉండే హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్ సున్నితమైన దారాన్ని పోలి ఉంటుంది. దట్టమైన గాలులకు తాడు, చెక్క పలకల బ్రిడ్జి మొత్తం ఊగిపోతుంది. (ఫోటో క్రెడిట్: వికీమీడియా కామన్స్)

% హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్, పాకిస్థాన్: హుంజా నది హిమానీనదాల జలాల్లో ప్రయాణించి, కారాకోరం శ్రేణి కఠినమైన ప్రకృతి దృశ్యాన్ని కలుపుతూ ఉండే హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్ సున్నితమైన దారాన్ని పోలి ఉంటుంది.

దట్టమైన గాలులకు తాడు, చెక్క పలకల బ్రిడ్జి మొత్తం ఊగిపోతుంది. (ఫోటో సేఘాలయ, భారతదేశంబీ లివింగ్ రూట్ వంతెనలు: మేఘాలయలోని అత్యంత అందమైన స్పష్టమైన వారసత్వ ప్రదేశాలలో లివింగ్ రూట్ వంతెనలు ఉన్నాయి. ఇవి ఇటీవలే తాత్కాలిక యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చబడ్డాయి. (ఫోటో క్రెడిట్: వికీమీడియా కామన్స్)మేఘాలయ, భారతదేశంబీ లివింగ్ రూట్ వంతెనలు: మేఘాలయలోని అత్యంత అందమైన స్పష్టమైన వారసత్వ ప్రదేశాలలో లివింగ్ రూట్ వంతెనలు ఉన్నాయి. ఇవి ఇటీవలే తాత్కాలిక యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చబడ్డాయి.

## వామ్మో ఇదెక్కడి అరాచకం.. లోన్ ఇచ్చిన వ్యక్తినే ఏకే-47 గన్‌తో కాల్చి చంపిన కానిస్టేబుల్

ఉగాండ రాజధాని కంపాలలో దారుణం చోటుచేసుకుంది. లోన్ వివాదంపై ఓ కానిస్టేబుల్ బ్యాంకులో పనిచేసే భారతీయుడ్ని తుపాకితో కాల్చి చంపడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే ఇవాన్ వాబ్‌వైర్(30) అనే కానిస్టేబుల్ టీఎఫ్ఎస్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో డైరెక్టర్‌గా పనిచేసే భండారి అనే వ్యక్తి వద్ద రూ.46 వేలు లోన్ తీసుకున్నాడు.

ఉగాండ రాజధాని కంపాలలో దారుణం చోటుచేసుకుంది. లోన్ వివాదంపై ఓ కానిస్టేబుల్ బ్యాంకులో పనిచేసే భారతీయుడ్ని తుపాకితో కాల్చి చంపడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే ఇవాన్ వాబ్‌వైర్(30) అనే కానిస్టేబుల్ టీఎఫ్ఎస్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో డైరెక్టర్‌గా పనిచేసే భండారి అనే వ్యక్తి వద్ద రూ.46 వేలు లోన్ తీసుకున్నాడు. అయితే మే 12న కానిస్టేబుల్ ఇవాన్ ఆ కంపెనీకి వచ్చాడు. తనకిచ్చిన లోన్ డబ్బులు పెరిగాయని చెప్పాడు. దీంతో అతనికి భండారి మధ్య వివాదం చెలరేగింది. దీంతో కోపంలో ఉన్న ఇవాన్ ఆఫ్ డ్యూటీలో ఉండగానే తన వద్ద ఉన్న ఏకే 47 తుపాకితో.. భండారిపై పలు రౌండ్లు కాల్పులు జరుపగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

ఆ తర్వాత ఇవాన్ ఆ ఏకే 47 తుపాకిని అక్కడే విడిచిపెట్టి పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. హత్య జరిగిన ప్రాంతంలో సుమారు 13 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇవాన్ కోసం గాలించి ఎట్టకేలకు అతడ్ని అరెస్టు చేశారు. అయితే గతంలో ఇవాన్‌కు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో రెండు సార్లు ఆస్పత్రిలో కూడా అడ్మిట్ అయ్యాడు. ఐదేళ్ల క్రితమే అతను తుపాకీలు వినియోగించకుండా నిషేధం కూడా విధించారు. కానీ ఇవాన్ మాత్రం ఆఫ్ డ్యూటీలో ఉండగానే తన రూమ్‌లో ఉంటున్న తోటి కానిస్టేబుల్ నుంచి తుపాకిని దొంగిలించి.. భండారిపై కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘటనపై ఉగాండ అధ్యక్షుడు యోవేరి ముసెవాని



స్పందించారు. ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్‌కు తుపాకిని ఎలా వచ్చింది. పోలీసులు వాటిని ఎక్కడ దాచారు అనే విషయాలపై సమాధానం చెప్పాలంటూ భద్రతా సిబ్బందిని డిమాండ్ చేశారు.

## సరికొత్త రికార్డు సృష్టించిన శాస్త్రవేత్త.. 76 రోజులుగా సముద్రపు నీటిలోపలే ఆవాసం



నైజీరియా:నీటీ లోపల కొద్దిసేపు ఉండటాన్నే ఎవరూ తట్టుకోలేరు. అలాంటిది ఓ వ్యక్తి దాదాపు 100 రోజులు నీటిలోనే ఆవాసం ఉండి సరికొత్త రికార్డు సృష్టించేందుకు అమెరికాకు చెందిన ఓ ప్రొఫెసర్ ప్రయత్నిస్తున్నాడు. అయితే ఇప్పటివరకు ఆయన సుమారు 76 రోజులుగా సముద్రపు నీటి అడుగు భాగంలో నిర్మించిన ఆవాసంలో ఉంటున్నాడు.

నీటీ లోపల కొద్దిసేపు ఉండటాన్నే ఎవరూ తట్టుకోలేరు. అలాంటిది ఓ వ్యక్తి దాదాపు 100 రోజులు నీటిలోనే ఆవాసం ఉండి సరికొత్త రికార్డు సృష్టించేందుకు అమెరికాకు చెందిన ఓ ప్రొఫెసర్ ప్రయత్నిస్తున్నాడు. అయితే ఇప్పటివరకు ఆయన సుమారు 76 రోజులుగా సముద్రపు నీటి అడుగు భాగంలో నిర్మించిన ఆవాసంలో ఉంటున్నాడు. మార్చి 1న ఫ్లోరిడాలోని కీ లార్గొలో సముద్ర జలాల్లో 30 అడుగుల దిగువన స్కూబా డైవర్స్ కోసం ఏర్పాటుచేసిన ఆవాసంలోకి ప్రొఫెసర్ జోసెఫ్ డిటూరి ప్రవేశించారు. అయితే ఇద్దరు ప్రొఫెసర్లు ఇదే ప్రాంతలోని నీటీ అడుగున 73 రోజుల పాటు జీవించి రికార్టు నెలకొల్పారు. అయితే ఇప్పుడు వారి రికార్డును కూడా జోసెఫ్ డిటూరి ప్రవేశించారు.

అయితే 100 రోజులు పూర్తైన తర్వాతే బయటకు వస్తానని జోసెఫ్ డిటూరి చెబుతున్నారు. తన ఆవాసంపై పీడనాన్ని తగ్గించే సాంకేతిక ఏర్పాట్లేవీ లేకుండానే ఆయన అక్కడ ఉంటున్నారు. విద్య, వైద్య, సముద్ర పరిశోధనల్లో భాగంగా నీటి అడుగున నివసించే ఈ వసతిని 'మెరైన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ అనే ఫౌండేషన్ ఏర్పాటు చేసింది. తీవ్రమైన ఒత్తిళ్లకు మానవ శరీరం ఎలా స్పందిస్తుందనే విషయంపై పరిశోధనలో భాగంగా ఈ ప్రయోగాన్ని చేస్తున్నట్లు ప్రొఫెసర్ జోసెఫ్ పేర్కొన్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే నీటి అడుగు నివాసం నుంచే ఆయన సౌత్ ఫ్లోరిడాలోని దాదాపు 2500 మంది వర్సిటీ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు.

## కుక్కకు గిన్నెస్ బుక్ లో స్థానం... స్పెషల్ ఏంటంటే..




పోర్చుగీస్ : ప్రపంచంలోనే అతి పెద్ద శునకం పుట్టినరోజు వేడుకకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీ అనేక విధాలుగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక దేశాల నుంచి అతిథులు వచ్చారు.

కుక్కకు గిన్నిస్ బుక్ లో స్థానం

పోర్చుగీస్ లో బాబీ అనే ఓ కుక్క 20 లేదా 25 సంవత్సరాలు జీవించడం కాదు..ఏకంగా 31వ పుట్టినరోజు జరుపుకుని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. మే 11న బాబీకి 31 ఏళ్లు నిండాయి. అయితే ఆ కుక్క పుట్టినరోజు వేడుక మే 13న జరిగింది. ఈ పార్టీకి వంద మందికి పైగా అతిథులు వచ్చారు.

కుక్కకు 31వ బర్త్ డే వేడుక

బాబీ అనే కుక్క పుట్టినరోజును యజమాని కోస్టా ఘనంగా జరిపారు. ఇరుగుపొరుగువారిని ఆహ్వానించి మటన్, చికెన్ , చేపలతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబీకి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను కోస్టా వెల్లడించారు.

అలెంటెజో జాతి కుక్క

పోర్చుగీస్ రాఫిరో డో అలెంటెజో జాతికి చెందిన మగ కుక్క. పోర్చుగల్‌లోని కాంక్విరాస్ గ్రామానికి చెందిన లియోనెల్ కోస్టా అనే మహిళ ఈ కుక్కను పెంచుకుంటోంది. కోస్టా తల్లిదండ్రులు మే 13, 1992న కుక్కను తమ ఇంటికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు బాబీని బంధించలేదని కోస్టా తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాబీ పేరు నమోదైంది. బాబీకి ప్రపంచంలోనే అతి పెద్ద కుక్క అనే బిరుదు లభించింది.

15 – 20 ఏళ్లు మాత్రమే ..

సాధారణంగా కుక్కలు 15 నుండి 20 సంవత్సరాలు మాత్రమే జీవిస్తాయి. కుక్కలు 25 సంవత్సరాలు జీవించాయంటే అది చాలా అరుదని చెప్పాలి. అయితే కొన్ని శునకాలు రెండు లేదా మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం జీవించాయంటే అద్భుతం అని చెప్పాలి.

బాబీ ఇంకా ఆరోగ్యంగానే ఉంది

31 ఏళ్ల తర్వాత కూడా బాబీ ఆరోగ్యం బాగానే ఉందని కోస్టా చెప్పారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాబీ పేరు నమోదు చేయడానికి ముందు, బాబీ మెడికల్ సర్టిఫికేట్‌ను తనిఖీ చేశారు. ఇందులో బాబీ పుట్టిన సంవత్సరం 1992 అని పేర్కొన్న తరువాత పురాతన కుక్క అని బిరుదు ఇచ్చారు.

రికార్డ్ బ్రేక్

ఇది జరిగిన రెండు వారాల తర్వాత, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పోర్చుగల్‌లో బాబీ అనే కుక్కను భూమి మీద అత్యధిక కాలం జీవించి ఉన్న కుక్కగా రికార్డును బద్దలు కొట్టింది. ఇప్పటి వరకు అత్యధిక కాలం జీవించి ఉన్న కుక్క ఆస్ట్రేలియాకు చెందిన బ్లూ (19-10-1939) పేరిట ఉంది.దాదాపు శతాబ్దం పాటు ఈ రికార్డు కొనసాగింది. బ్లూ రికార్డును బాబీ బద్దలు గొట్టింది. 1992లో పోర్చుగీసు ప్రభుత్వం రికార్డుల్లో పుట్టిన తేదీ నమోదు అయింది. బాబీ నాలుగు మగ కుక్కపిల్లలలో ఒకటిగా జన్మించింది.

## గరిట తిప్పింది.. గిన్నీస్ రికార్డుకెక్కింది!

### కాకపోతే 4 రోజులు నాన్‌స్టాప్ వంటచేసింది



నైజీరియా: నైజీరియాకు చెందిన ఓ మహిళా చెఫ్ నాన్?స్టాప్‌గా ?100 గంటల పాటు వంట చేసి సోమవారం (మే 15) గిన్నీస్ రికార్డు బ్రేక్ చేసింది. ఇప్పటి వరకు భారత చెఫ్ లతా టాండన్ అనే మహిళ పేర ఉన్న 87 గంటల 45 నిమిషాల రికార్డును నైజీరియన్ చెఫ్ తిరగరాసింది... నైజీరియాకు చెందిన ఓ మహిళా చెఫ్ నాన్?స్టాప్‌గా ?100 గంటల పాటు వంట చేసి సోమవారం గిన్నీస్ రికార్డు బ్రేక్ చేసింది. ఇప్పటి వరకు భారత చెఫ్ లతా టాండన్ అనే మహిళ (2019) పేర ఉన్న 87 గంటల 45 నిమిషాల రికార్డును నైజీరియన్ చెఫ్ తిరగరాసింది. నైజీరియాకు చెందిన హిల్డా బాసి అనే మహిళ గత గురువారం నుంచి నాన్?స్టాప్‌గా వంద గంటల పాటు ఆమె వంట చేసింది. లండన్ కాలమానం ప్రకారం.. గత మధ్యాహ్నం 3 గంటలకు వంట చేయడం ప్రారంభించిన బాసి రాత్రి 7.45కు వంద గంటలకు వంట పూర్తి చేసి రికార్డు నెలకొల్పింది. ఇన్ని గంటలసేపూ ఏం వండిందా..? అనేకదా అనుమానంగా చూస్తున్నారు. ఒక్కటేమిటి నైజీరియా ప్రత్యేక వంటకాలన్నింటినీ చేసేసింది. సూప్‌లు, టొమాటో రైస్ వంటి పలు డిష్‌లు తయారు చేసింది. 12 గంటలు నాన్?స్టాప్ వంట చేసి, ఓ గంట సేపు విశ్రాంతి తీసుకునేది. ఆ గంట సమయంలోనే స్నానం, మెడికల్ చెకప్‌లు పూర్తి చేసుకునేది. ఇలా రాత్రింబగళ్లు కష్టించి వంద గంటలు వంట చేసి దేశంలో సెన్సేషన్‌గా మారింది బాసి. లెక్కి ప్రాంతంలో ఆమె రికార్డు కోసం చేస్తున్న ప్రయత్నాన్ని వీక్షించేందుకు వేలాది మంది తరలివచ్చారు. పాటలు పాడుతూ ఆమెను ప్రోత్సహించారు. వంద గంటలు పూర్తి కాగానే అభినందనలతో బాసిని ముంచెత్తారు. ఆన్‌లైన్‌లోపూ ఆమె వంటల ప్రోగ్రాంను లైవ్ ప్రసారం చేశారు. రికార్డు నెలకొల్పగానే నైజీరియా అధ్యక్షుడు ముహమ్మదు బుహారీ సైతం బాసిని అభినందిస్తూ ట్వీట్ చేశారు.ఆడవారి సంకల్ప బలం చాటిచెప్పేందుకే ఈ సుదీర్ఘ వంటల కార్యక్రమాన్ని చేపట్టినట్లు బాసి తెల్పింది. ఆఫ్రికా సమాజంలో సరైన ప్రాధాన్యం పొందలేకపోతున్న మహిళలకు సంఘీభావంగా ఈ రికార్డు నెలకొల్పినట్లు వివరించింది. తన ప్రయత్నం ద్వారా నైజీరియా యువత సంకల్పం గురించి ప్రపంచానికి చాటిచెప్పాలనుకున్నట్లు మీడియాకు తెల్పింది. ఇక అన్ని గంటలపాటు చేసిన వంటలను అక్కడకు చూడటానికి వచ్చిన వారికి ఫ్రీగా వడ్డించింది బాసి.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
మంగళవారం 24 జూన్ 2025

# ఛత్రపతి బడ్జెట్.. అన్ని కోట్లా?



బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. దాదాపు నాలుగైదు నెలలుగా దేశ వ్యాప్తంగా ట్రెండ్ అవుతోన్న పేర్లలో ఇది ఒకటి. దీనికి కారణం అతడు ఇటీవలే 'ఛత్రపతి' అనే చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమకు హీరోగా పరిచయం అవడమే. దీనికితోడు ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ సంస్థ భారీ బడ్జెట్తో నిర్మించింది. దీంతో ఈ సినిమా దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిపోయింది.

తెలుగులో హిట్టైన 'ఛత్రపతి'ని సాయి శ్రీనివాస్ హీరోగా వీవీ వినాయక్ తెరకెక్కించాడు. దీంతో ఆరంభంలోనే ఈ మూవీ అందరి దృష్టినీ ఆకర్షించింది. ఫలితంగా అత్యధిక బిజినెస్ను జరుపుకుంది. అందుకు అనుగుణంగానే ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లొకేషన్లలో విడుదలైంది. కానీ దీనికి మాత్రం ఆశించిన రీతిలో కలెక్షన్లు దక్కడం లేదన్న విషయం తెలిసిందే.'ఛత్రపతి' మూవీ దేశ వ్యాప్తంగా సెన్సేషన్ అవుతోన్న నేపథ్యంలో తాజాగా ఈ సినిమా బడ్జెట్ వివరాలు బయటకు వచ్చాయి. ఇవి చూసి అందరూ షాక్ అవుతోన్నారు. ఎందుకంటే.. ఈ చిత్రానికి రూ. 40 కోట్లు లోపు బడ్జెట్ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఊహించని విధంగా ఈ క్రేజీ మూవీకి ఏకంగా రూ. 60 - 70 కోట్లు ఖర్చు పెట్టారని బీ టౌన్ ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.బడ్జెట్ మాత్రమే కాదు.. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించిన 'ఛత్రపతి' చిత్రాన్ని ప్రమోషన్ చేయడం కోసం కూడా పెన్ స్టూడియోస్ సంస్థ భారీగానే ఖర్చు చేసిందని తెలిసింది. దీనికోసం నిర్మాతలు ఏకంగా రూ. 10 కోట్లు వరకూ ఖర్చు పెట్టారంట. అంటే.. సినిమాను థియేటర్లలోకి తీసుకు వెళ్లడానికి మొత్తంగా ఈ సినిమాకు రూ. 70 - 80 కోట్లు బడ్జెట్ అయిందని అంటున్నారు.ఇదిలా ఉండగా.. 'ఛత్రపతి' మూవీకి ఖర్చు పెట్టిన డబ్బు మొత్తాన్ని పెన్ స్టూడియోస్ సంస్థ థియేట్రికల్ శాటిలైట్ ఓటీటీ ఆడియో రైట్స్ ద్వారానే తెచ్చుకుందని తెలిసింది. అంటే.. ఈ సినిమా టేబుల్ ప్రాఫిట్స్తోనే విడుదలైందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి.అంటే.. దీనికి ఎంత కలెక్షన్లు వచ్చినా అవి వాళ్లకు లాభాలుగానే మారుతాయని చెప్తున్నారు. మొత్తానికి బెల్లంకొండ మీద నమ్మకం పెన్ స్టూడియోస్ సంస్థను రూ. 80 కోట్లు వరకూ ఖర్చు చేయించిందన్న మాట.

# నడుము అందాలతో మాయ చేస్తోన్న కృతి



కస్టడీ మూవీతో తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చిన అందాల భామ కృతి శెట్టికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. ఉప్పెన సినిమాతోనే ఈ అమ్మడు కుర్రాళ్ళ మతి పోగొట్టే కలల రాకుమారిగా మారిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇన్ స్టాగ్రామ్ లో అమ్మడుకి ఫాలోయింగ్ కూడా పెరిగిపోయింది. ప్రస్తుతం కృతి శెట్టికి ఇన్ స్టాగ్రామ్ లో 5.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.

ఈ కారణంగా ఆమె సోషల్ మీడియాలో ఎలాంటి ఫోటో షేర్ చేసిన అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. కృతి శెట్టి అభిమానులు అయితే ఆమెని తమ ఏంజెల్ లా చూస్తారు. ఇలాంటి ఆదరణ అతి కొద్ది మంది హీరోయిన్స్ కి మాత్రమే దొరుకుతుంది. ఈ బ్యూటీ కెరియర్ ఆరంభంలో వరుసగా హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. తరువాత కథల ఎంపికలో లోపల కారణంగా వరుస మూడు ఫ్లాప్ లు ఖాతాలో వేసుకుంది.

తాజాగా నాగ చైతన్యతో చేసిన కస్టడీ మూవీకి కూడా నెగిటివ్ టాక్ వస్తోంది. కెరియర్ పరంగా కస్టడీ మూవీ తనకి హెల్ప్ అవుతుందని కృతి శెట్టి భావించింది. ఈ మూవీ ప్రమోషన్స్ లో గట్టిగా పాల్గొని అన్ని విషయాలని షేర్చేసుకుంది.అలాగే ప్రమోషన్స్ ఈవెంట్స్ లో కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ తో అందరిని మెస్మరైజ్ చేసింది. ట్రెడిషనల్ లుక్ లోనే దర్శనం ఇచ్చిన అందాల ప్రదర్శన చేస్తూ వీక్షకులకి నేత్రానందం అందించింది.

తాజాగా ఈ అమ్మడు కస్టడీ ప్రమోషన్స్ సందర్భంగా ధరించిన కాస్ట్యూమ్స్ తో ట్రెడిషనల్ స్టైల్ లోనే ఉండే నడుము అందాలు కనిపించే విధంగా హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. పది గంటల్లో ఏకంగా 4.96 లక్షల మందికి పైగా ఈ ఫోటోలని లైక్ చేయడం విశేషం. ఈ ఫోటోలలో కృతి శెట్టి స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకొని వెడ్డింగ్ కాస్ట్యూమ్స్లో మెస్మరైజ్ చేస్తోంది.

ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. అతిలోక సుందరిలాంటి అందంతో మెరిసిపోతోన్న కృతి శెట్టిని కరెక్ట్ గా వాడుకుంటే ఆమెలో బెస్ట్ యాక్టర్ బయటకోస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. కథల ఎంపిక విషయంలో కాస్తా కేర్ తీసుకొని ముందుకి వెళ్లాలని కోరుకుంటున్నారు.

# ముందుగానే 'జపాన్'కి వెళ్లనున్నామా..?

తమిళ హీరో కార్తీ ప్రస్తుతం 'జపాన్' అనే విభిన్నమైన చిత్రంలో నటిస్తున్న విషయం తెల్సిందే. రాజు మురుగన్ అనే కొత్త దర్శకుడు ఈ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అవ్వబోతున్నాడు. విభిన్నమైన లుక్ తో కార్తీని ఈ సినిమాలో చూడబోతున్నాం అంటూ ఇప్పటికే విడుదల అయిన ఫస్ట్ లుక్ పోస్టర్ ని చూస్తే అర్థం అవుతుంది.ఇక ఈ సినిమాను ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు ఆమధ్య ప్రకటించారు. కానీ దీపావళికి పెద్ద హీరోల సినిమాలు చాలా ఉండి పోటీ ఎక్కువగా ఉండటం వల్ల ఆ పోటీ నుండి జపాన్ ను తప్పించాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.మరీ ఆలస్యం చేయకుండా అనుకున్న సమయం కంటే ముందుగానే జపాన్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశ్యంతో చిత్ర యూనిట్ సభ్యులు ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వినాయక చవితికి 'జపాన్' వచ్చే అవకాశం ఉంది.కార్తీ గత చిత్రాలు ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సత్తా చాట లేక పోయాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమా అక్కడ ఇక్కడ ఆకట్టుకునే విధంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కమర్షియల్ కాన్సెప్ట్ తో దర్శకుడు రాజు మురుగన్ దర్శకత్వంలో కార్తీ ఈ సినిమాని చేస్తున్నాడు.ఈ సినిమాలో కార్తీకి జోడీగా అను ఎమాన్యూల్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగు స్టార్ కమెడియన్ సునీల్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ సినిమాతో కార్తీ ఒక భారీ కమర్షియల్ సక్సెస్ ని దక్కించుకునే అవకాశాలు ఉన్నాయంటూ ఆయన అభిమానులు నమ్మకంతో ఉన్నారు.





# సౌత్ సినిమాలపై ఫోకస్.. దీపిక మాస్టర్ ప్లాన్..!

బాలీవుడ్ స్టార్ యాక్ట్రెస్ దీపిక పదుకొనె ఇప్పుడు తన ఫోకస్ అంతా కూడా సౌత్ సినిమాల మీద పెట్టింది. ఒకప్పుడు సౌత్ సినిమా ఆఫర్ వస్తే చాలా లైట్ తీసుకున్న హీరోయిన్స్ పాన్ ఇండియా స్థాయిలో సౌత్ సినిమాలు చేస్తున్న సంచలనాలు చూసి ఆ సినిమాల్లో వారు కూడా భాగం అవ్వాలని చూస్తున్నారు. ఈ క్రమంలో బాలీవుడ్ హాట్ బ్యూటీ దీపిక పదుకొనె కూడా సౌత్ సినిమాల మీద స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది. ఇప్పటికే ప్రభాస్ ప్రాజెక్ట్లో నటిస్తున్న అమ్మడు లేటెస్ట్ గా మరో సౌత్ సినిమా సైన్ చేసినట్టు తెలుస్తుంది.`మిళంలో శింబు హీరోగా వస్తున్న సినిమాకు దీపిక ఓకే చెప్పినట్టు తెలుస్తుంది. రాంకమల్ ఇంటర్నేషనల్ బ్యానర్ లో కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమాలో దీపిక హీరోయిన్ గా చేస్తుందట. ఈ సినిమాను దేసింగు పెరియసామి డైరెక్ట్ చేస్తున్నారని తెలుస్తుంది. కన్నుం కన్నుం కొల్లైయడిత్తాల్ తో తన ప్రతిభ చాటిన దర్శకుడు దేసింగు పెరియసామి శింబుతో ఒక యాక్షన్ ఎంటర్టైనర్ ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. ఇక సినిమాను పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేయగా కథనాయికగా దీపిక బెటర్ అని ఆమెని ఫిక్స్ చేశారు.

అసలైతే ఈ సినిమాలో సూపర్ స్టార్ రజనీకాంత్ ని తీసుకోవాలని అనుకున్నారు కానీ ఏమైందో ఏమో కానీ రజనీ ప్లేస్ లో శింబు వచ్చాడు. సౌత్ నుంచి వెళ్లినా సరే బాలీవుడ్ లో సెటిల్ అయిన దీపిక ఇప్పుడు తన దృష్టి సౌత్ సినిమాల మీద పెట్టింది. ప్రభాస్ ప్రాజెక్ట్ తో ఎలాగు నేషనల్ లెవెల్ లో అమ్మడు సత్తా చాటుతుంది. ఆ సినిమా రిలీజ్ టైం లో దీపికకి మరిన్ని సౌత్ సినిమాల ఆఫర్లు వస్తాయని చెప్పొచ్చు. తెలుగులో మహేష్ చరణ్ లాంటి స్టార్ సినిమాల్లో నటించాలని ఇదివరకు దీపికకు ఆఫర్ ఇచ్చినా అమ్మడు అప్పుడు చేయడానికి ఒప్పుకోలేదు. కానీ ఇప్పుడు తెలుగు సినిమాలు పాన్ ఇండియా మార్కెట్ పై చేస్తున్న హడావుడి చూసి తెలుగు సినిమా ఆఫర్ అనగానే వెంటనే ఓకే చెప్పేస్తున్నారు బాలీవుడ్ భామలు. దీపిక అయితే రెండు క్రేజీ ప్రాజెక్ట్ లతో సౌత్ ఆడియన్స్ ని అలరించడానికి వస్తుంది.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015,